



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక　PEN POWER TELUGU DAILY　ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11　సంచిక : 243　పేజీలు :12　సంపాదకులు : గంట్యాడ అప్పారావు　ప్రచురణ : ఒంగోలు　శనివారం 10 మే 2025　వెల : 5/-రూ॥
VOLUME :11　ISSUE : 243　PAGES :12　EDITOR : GANTYADA APPARAO　PUBLISHED :ONGOLE　SAT 10 MAY 2025　PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# పాక్ దాడులను అప్పటికప్పుడే తిప్పికొట్టాం




- యుద్ధ విమానాలతో దాడికి పాక్ విఫలయత్నం
- జమ్మూ, రాజస్థాన్, పంజాబ్‌లపైకి ప్రయోగం
- విమానాశ్రయం, సైనిక కేంద్రాలే లక్ష్యం..
- ఆత్మాహుతి డ్రోన్లను ప్రయోగించిన శత్రు దేశం
- 3 ఫైటర్ జెట్లసహా అన్నింటినీ చిత్తుచేసిన భారత సైన్యం

- 400 డ్రోన్‌లతో పాకిస్థాన్ దాడి... పౌర విమానాలను రక్షణ కవచంగా వాడుకుంది: విక్రమ్ మిస్రీ
- భారత్‌లోని 36 సరిహద్దు ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్ల దాడి
- 300-400 డ్రోన్లతో గురువారం రాత్రి దాడులకు పాల్పడిన పాక్
- భారత సైనిక స్థావరాలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా దాడులు
- పౌర విమానాలను రక్షణ కవచంగా పాక్ వాడుతోందని భారత్ ఆరోపణ

వివరాలు 2లో..

## తెలుగు జవాన్ మురళి వీర మరణం

- పాక్ జరిపిన కాల్పుల్లో ఏపీకి చెందిన జవాన్ మురళీ నాయక్ వీరమరణం
- వీర జవాన్‌ది ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా
- ఒక్కగానొక కొడుకు విగతజీవిగా మారడంతో తల్లి రోదన
- శనివారం స్వగ్రామానికి వీర జవాన్ పార్థివ దేహం



**పెన్ పవర్ డెస్క్:**ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఆపరేషన్‌ను సహించలేని దాయాది పాకిస్థాన్ వక్రబుద్ధితో భారత సరిహద్దు ప్రాంతాలపై మిస్సైల్, డ్రోన్ దాడులకు తెగబడుతోంది. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందారు. ఈ వీర జవాన్‌ది ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని కల్లి తండా. గురువారం రాత్రి సరిహద్దు వెంబడి పాక్ కాల్పులు జరపగా మన సైన్యం కూడా దీటుగానే బదులిచ్చింది. ఈ ఎదురుకాల్పుల్లో మురళీ నాయక్ చనిపోయారు. మురళీ నాయక్ మరణ వార్త తెలుసుకున్న తల్లి గుండెలవిసేలా రోదిస్తోంది.అల్లారుముద్దుగా పెంచిన ఒక్కగానొక కొడుకు విగతజీవిగా మారడంతో ఆ తల్లి ఏడుస్తున్న

వివరాలు 2లో..

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

- శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు
- అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది
- డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలతో సోదాలు
- బెదిరింపు ఈ-మెయిల్ మూలాలపై అధికారుల విచారణ

పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానా శ్రయంలో కలకలం రేగింది. విమానాశ్రయంలో బాంబు అమర్చినట్లు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి అధికారులకు ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు సందేశం అందింది. ఈ సమాచారంతో అప్రమత్తమైన

వివరాలు 2లో..



## భానుడి భగభగ... ప్రకాశం జిల్లాలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత

- ప్రకాశం దరిమడుగులో 42°C, తిరుపతి గంగుడుపల్లెలో 41.3°C
- కోనసీమ ఆత్రేయపురంలో 63.7మిమీ, చొప్పెలలో 55మిమీ వర్షపాతం
- 3 మండలాల్లో తీవ్ర వడగాలులు, 23 మండలాల్లో వడగాలులు.
- అల్లూరి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లో పిడుగులతో వర్షాలు.
- ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచన



వివరాలు 2లో..

## చంద్రబాబు దీన్ని ముందుగానే గుర్తించారు



- టీడీపీ రాజకీయ శిక్షణ తరగతులు మూడో రోజు విజయవంతంగా ముగింపు
- ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- రాజకీయాలు ప్రజాసేవకేనని, ఆర్థిక లబ్ధి కోసం కాదని పల్లా ఉద్బోధ
- ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయాలు, సంక్షేమ పథకాల ప్రస్తావన
- గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ ఆదేశాల మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న

వివరాలు 2లో..

### 'జెడ్ ప్లస్' కేటగిరీ భద్రత పునరుద్ధరించాలన్న జగన్...

## హైకోర్టులో విచారణ వాయిదా



పెన్ పవర్ డెస్క్:ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి హైకో ర్టులో నిరాశ ఎదురైంది. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరు ద్ధరించాలని, ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ ఆయన గురువారం ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం...

వివరాలు 2లో..

- జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతపై ఏపీ హైకోర్టును ఆశ్రయించిన జగన్
- తనకు ప్రాణహాని ఉందని పిటీషన్‌లో పేర్కొన్న మాజీ సీఎం
- ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు... తదుపరి విచారణ వేసవి తర్వాతకు వాయిదా

### ప్రధాని మోడీ నివాసంలో కీలక భేటీ..

## త్రివిధ దళాధిపతులు హాజరు



**పెన్ పవర్ డెస్క్:** భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ నివాసంలో శుక్రవారం (మే 9) కీలక భేటీ నిర్వహించారు. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి భారత త్రివిధ దళ ఉన్నతాధికారులు హాజరయ్యారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. గురువారం (మే 8) రాత్రి పాక్ చేసిన దాడులు, దానికి కౌంటర్‌గా భారత ప్రతిదాడులకు సంబంధించిన పరిణామాలను అధికారులను ప్రధానికి వివరించారు. ఉద్రిక్తతల వేళ త్రివిధ దళాధిపతులతో ఒకేసారి ప్రధాని భేటీ కావడంతో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, ఆపరేషన్ సిందూర్‌కు కౌంటర్‌గా గురువారం (మే 8) రాత్రి భారత్ లోని పలు ప్రాంతాలపై పాక్ దాడులకు ప్రయత్నించింది.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# నాతో పెట్టుకుంటే.. ఏమవుతుందో తెలిస్తే...?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుంది.

**నష్టం చేకూరుస్తుందని...**

అయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్.

**సంకేతాలవేనా?**

కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.

**ఈడీ తో పాటు...**

ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రాజ్ కసిరెడ్డి తో పాటు వైసీపీ పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితో పాటు మరికొందరిని ఈడీ నిందితులుగా చేర్చడంతో ఇది జగన్ ను కూడా ఇరికించడానికి ముందస్తు ట్రయల్ అని ఈ కేసు తెలిసిన వారు అంటున్నారు. అయితే జగన్ మానసికంగా సిద్ధమయినప్పటికీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ తో పాటు సీబీఐ కూడా ఈ కేసులో ఎంటర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. అదే జరిగితే జగన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థలు విచారించే అవకాశాలు కూడా లేకపోలేదని పలువురు న్యాయనిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడలో సక్సెస్ అయినట్లేనని రాజకీయంగా కూడా కామెంట్స్ వినపడుతున్నాయి.

# పాక్ దాడులను అప్పటికప్పుడే తిప్పికొట్టాం

భారత్‌లోని కీలక సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ గురువారం రాత్రి భారీ స్థాయిలో డ్రోన్ల దాడికి పాల్పడిందని భారత ప్రభుత్వం వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని సుమారు 36 ప్రాంతాలపై 300 నుంచి 400 డ్రోన్లను ప్రయోగించిందని భారత సైన్యం తెలిపింది. ఈ దాడుల వెనుక భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచారాన్ని సేకరించడమే పాక్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొంది.'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఈ సంచలన విషయాలను తెలిపారు.

గురువారం రాత్రి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగి, నియంత్రణ రేఖ వెంబడి ఉల్లంఘనలకు పాల్పడుతూ భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు ప్రారంభించిందని వారు వివరించారు. పాక్ వైపు నుంచి వచ్చిన అనేక డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని, ఈ ఘటనల్లో పలువురు గాయపడ్డారని వారు పేర్కొన్నారు. పంజాబ్ సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తత కొనసాగుతోందని, పాక్ దాడులను భారత వాయుసేన సమర్థంగా అడ్డుకుందని తెలిపారు. దాడుల కోసం టర్కీకి చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' రకం డ్రోన్లను పాకిస్థాన్ ఉపయోగించినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసిందన్నారు.

**పౌర విమానాలను రక్షణ కవచాలుగా వాడుకుంది**

ఈ దాడుల సందర్భంగా పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా వాడుకుందని భారత రక్షణ శాఖ ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులు ప్రారంభించినప్పటికీ, కరాచీ, లాహోర్ మధ్య పౌర విమాన సర్వీసులను నిలిపివేయలేదని వారు తెలిపారు. తమ దాడులకు భారత్ నుంచి ప్రతిస్పందన వస్తుందని తెలిసి కూడా, పౌర విమానాలను అడ్డుపెట్టుకోవడం ద్వారా పాకిస్థాన్ అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరించిందని అన్నారు.

ఇది భారత్-పాక్ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో ప్రయాణించే విమానాలతో పాటు, పాకిస్థాన్‌లోని పౌర విమానాలకు కూడా సురక్షితం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రార్థనా మందిరాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోందని, ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు.

అంతర్జాతీయ విమానయాన నిబంధనలను, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని భారత వాయుసేన పూర్తి సంయమనంతో వ్యవహరించిందని కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు స్పష్టం చేశారు. పాకిస్థాన్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి కవ్వింపు చర్యలను భారత్ ఉపేక్షించబోదని వారు హెచ్చరించారు.

# శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

- మొదటి పేజీ తరువాయి

విమానాశ్రయ అధికారులు, భద్రతా సిబ్బంది వెంటనే తనిఖీలు చేపట్టారు. బాంబు బెదిరింపు ఈ-మెయిల్ అందిన వెంటనే, శంషాబాద్ విమానాశ్రయ అధికారులు పోలీసులకు, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్)కు సమాచారం అందించారు. దీంతో పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమై, హుటాహుటిన రంగంలోకి దిగారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ బృందాలను రప్పించి విమానాశ్రయ ప్రాంగణమంతా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల రాకపోకలు, లగేజీ స్కానింగ్ పాయింట్లు, పార్కింగ్ ప్రదేశాలు సహా కీలకమైన అన్ని ప్రాంతాల్లోనూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అయితే, ఈ బెదిరింపు ఈ-మెయిల్ నిజమైనదా లేక కేవలం ఆకతాయిల చర్యా అనే కోణంలో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ-మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు పంపారు? అనే వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతను ఇప్పటికే కట్టుదిట్టం చేశారు.

# తెలుగు జవాన్ మురళి వీర మరణం

- మొదటి పేజీ తరువాయి

తీరు అందరినీ కలచివేస్తోంది. మళ్లీ తన కుమారుడిని చూడలేనంటూ ఇంటికి వస్తున్న బంధువులను పట్టుకుని విలపిస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. జవాన్ ఇతర కుటుంబ సభ్యులు కూడా కన్నీరుమున్నీరు అవుతున్నారు. దీంతో మురళీ నాయక్ స్వగ్రామం కల్లితండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా, మురళీ నాయక్ పార్థివ దేహం రేపు స్వగ్రామానికి చేరుకోనుందని సమాచారం.

## ప్రధాని మోడీ నివాసంలో కీలక భేటీ..

# త్రివిధ దళాధిపతులు హాజరు

- మొదటి పేజీ తరువాయి

భారత సైనిక స్థావరాలు, ప్రార్థనా స్థలాలు, ఎయిర్ పోర్టులే లక్ష్యంగా మిసైళ్లు, డ్రోన్లతో ఎటాక్ చేసింది. వెంటనే అప్రమత్తమైన భారత సైన్యం.. పాక్ దాడులకు ఎక్కడికక్కడే తిప్పికొట్టింది. అదే సమయంలో పాక్ దాడులకు ధీటుగా కౌంటర్ ఎటాక్ చేసింది. పాక్ లోని పలు ప్రాంతాలపై డ్రోన్లతో దాడి చేసింది. ఇరు దేశాల మధ్య పరస్పర దాడులతో గురువారం (మే 8) రాత్రి బోర్డర్లో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో గురువారం రాత్రి జరిగిన పరిణామాలను త్రివిధ దళాల ఉన్నతాధికారులు ప్రధాని మోడీ క్షుణ్ణంగా వివరించారు.

# భానుడి భగభగ... ప్రకాశం జిల్లాలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత

పెన్ పవర్ డెస్క్:ఏపీలో కొన్ని జిల్లాల్లో భానుడు ప్రతాపం చూపిస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వర్షాలు కురుస్తున్నాయి. నేడు రాష్ట్రంలోని పలుచోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదవగా, కొన్ని ప్రాంతాల్లో వర్షం పాతం నమోదైంది. రేపు శనివారం కూడా ఇదే తరహా వాతావరణం కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) కీలక సూచనలు జారీ చేసింది. ప్రకాశం జిల్లా దరిమడుగులో అత్యధికంగా 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, తిరుపతి జిల్లా గంగుడుపల్లెలో 41.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు ఏపీఎస్డీఎంఏ తెలిపింది. మరోవైపు, కొన్ని జిల్లాల్లో వాతావరణం చల్లబడింది. కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో అత్యధికంగా 63.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అదే జిల్లా చొప్పెలలో 55 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఆకస్మిక వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది.

**వాతావరణ సూచన**

రేపు శనివారం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల నుంచి 43.5 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ అంచనా వేసింది. మూడు మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 23 మండలాల్లో వడగాలుల ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిదని సూచించింది. అదే సమయంలో, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ పేర్కొంది. అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇతర జిల్లాల్లో కూడా చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

# గుజరాత్‌లో బాణసంచా, డ్రోన్లపై వారం రోజుల నిషేధం



భారత్, పాకిస్థాన్‌ల మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గుజరాత్ ప్రభుత్వం కీలక భద్రతా చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వచ్చేలా వారం రోజుల పాటు డ్రోన్లు, బాణసంచా వినియోగంపై నిషేధం విధిస్తున్నట్లు ఆ రాష్ట్ర హోంశాఖ మంత్రి హర్ష్ సంఘవి ప్రకటించారు. ప్రజల భద్రత, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం అనంతరం హర్ష్ సంఘవి ఈ వివరాలను ఎక్స్ వేదికగా వెల్లడించారు. "రాష్ట్రంలో జరిగే ఏ వేడుకల్లోనైనా బాణసంచా, డ్రోన్లపై ఈ నెల 15వ తేదీ వరకు నిషేధం విధిస్తున్నాం. దయచేసి ఈ మార్గదర్శకాలను పాటించి, ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నాం" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత బలగాలు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్‌తో సరిహద్దు పంచుకుంటున్న గుజరాత్, పంజాబ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు భద్రతను మరింత కట్టుదిట్టం చేశాయి. ఇందులో భాగంగానే గుజరాత్ ప్రభుత్వం తాజా ఆంక్షలను విధించింది.

## 'జెడ్ ప్లస్' కేటగిరీ భద్రత పునరుద్ధరించాలన్న జగన్...

# హైకోర్టులో విచారణ వాయిదా

- మొదటి పేజీ తరువాయి

తదుపరి విచారణను వేసవి తర్వాతకు వాయిదా వేసింది. తనకు ఉన్న ప్రాణహాని దృష్ట్యా సీఆర్‌పీఎఫ్ లేదా ఎన్ఎస్‌జీలతో సెక్యూరిటీ కల్పించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని జగన్ అభ్యర్థించారు. తన నివాసం, కార్యాలయం వద్ద పటిష్టమైన భద్రతతో పాటు, జామర్లు, పూర్తిస్థాయిలో పనిచేసే బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సమకూర్చాలని కోరారు. అయితే, కేంద్రం పట్టించుకోకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తనకు తగిన భద్రత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోర్టును విన్నవించారు.

తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, నోటీసు గానీ ఇవ్వకుండా తన భద్రతను భారీగా తగ్గించేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# టర్కీకి చెందిన డ్రోన్లతో పాకిస్తాన్ దాడి: భారత్ ఎయిర్ పోర్టులను టార్గెట్ చేస్తోంది

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్?కు కౌంటర్?గా గురువారం (మే 8) రాత్రి పాక్ భారత్?పై దాడులకు పాల్పడటం, పాక్ దాడులకు భారత్ కౌంటర్ ఎటాక్ ఇచ్చిన వివరాలను కేంద్ర విదేశాంగ శాఖ శుక్రవారం (మే 9) మీడియాకు వెల్లడించింది. కల్నల్ సోఫియా, వింగ్ కమాండర్ వ్యోమికా, విదేశాంగ సెక్రటరీ విక్రమ్ మిస్రీ మీడియాకు బ్రీఫింగ్ చేశారు. గురువారం (మే 8) రాత్రి భారత పశ్చిమ సరిహద్దు ప్రాంతంపై పాక్ దాడులకు దిగింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులకు ప్రయత్నించింది. భారత్?లోని నాలుగు ఎయిర్ పోర్టులు లక్ష్యంగా పాకిస్థాన్ డ్రోన్లు ప్రయోగించింది. లేహ్ నుంచి సర్ క్రీక్ వరకు మొత్తం 36 చోట్ల దాడులకు పాల్పడింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో పాక్ దాడులను భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రయోగించిన డ్రోన్లను కూల్చివేశాం. ప్రస్తుతం ఆ డ్రోన్ల పరిశీలన జరుగుతోంది. అవి టర్కీకి చెందిన డ్రోన్లుగా గుర్తించాం. భటిండా సైనిక స్థావరంపై దాడికి ప్రయత్నం జరిగింది. కశ్మీర్ లోని తంగ్ధర్, యూరీలో పాక్ దాడులకు తెగబడింది. పాక్ దాడులకు కౌంటర్ భారత్ ప్రతి దాడులు చేసింది. భారత్ చేసిన కౌంటర్ ఎటాక్ లో పాక్ కు తీవ్ర నష్టం వాటిల్లింది. పౌరవిమానాలను కవచంగా ఉపయోగించుకుని పాక్ దాడులకు పాల్పడుతోంది. ఎల్వోసీ వెంబటి పాక్ పదే పదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోంది. బోర్డర్లో భారీ ఆర్టిలరీలతో పాక్ కాల్పులు జరుపుతోంది. పాక్ యుద్ధ విమానాలు పరిధి ధాటి భారత్ లోకి ప్రవేశించగా వాటిని కూల్చేశామని వెల్లడించారు.

# చంద్రబాబు దీన్ని ముందుగానే గుర్తించారు

- మొదటి పేజీ తరువాయి

రాజకీయ శిక్షణా కార్యక్రమం మూడో రోజు విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పార్టీ పొలిటికల్ యాక్షన్ కమిటీ నాయకుడు లక్ష్మణ్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతలపూడి నియోజకవర్గ నేతలను ఉద్దేశించి పల్లా శ్రీనివాసరావు ప్రసంగించారు. రాజకీయాల్లోకి ప్రవేశించే వారు అధికారం కోసమో, ఆర్థిక ప్రయోజనాల కోసమో కాకుండా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఉండాలని పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రజాసేవనే పరమాత్మ సేవగా భావించే వారే ప్రజల మన్ననలు పొంది, రాజకీయాల్లో చిరస్థాయిగా నిలబడతారని ఆయన పేర్కొన్నారు. 'ప్రజలే దేవుళ్లు, ప్రజాస్వామ్యమే దేవాలయం' అనే నినాదంతో టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత ఎన్టీఆర్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి వారి గౌరవాన్ని పెంచిన ఘనత టీడీపీదేనని వివరించారు.

ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ, చంద్రబాబు విజన్ 2020తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ విప్లవానికి నాంది పలికి, హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారని పల్లా కొనియాడారు. ఆయన ముందుచూపు వల్లే నేడు లక్షలాది మంది తెలుగు యువత ఐటీ రంగంలో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కృత్రిమ మేధ (ఏఐ) కీలకం కానుందని, దీనిని కూడా చంద్రబాబు ముందుగానే గుర్తించి 'విజన్ ఏ 2047 స్వర్ణాంధ్ర' లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంపై పల్లా శ్రీనివాసరావు తీవ్ర విమర్శలు చేశారు. కొందరు నాయకులు అబద్ధాలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అన్ని విధాలా నష్టపరిచారని ఆరోపించారు. ప్రకృతి వనరులను దోచుకున్నారని, ప్రశ్నించిన వారిని ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. అందుకే ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారని, అయినా వారిలో మార్పు రావడం లేదని వ్యాఖ్యానించారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన వారు చట్టం నుండి తప్పించుకోలేరని, చైనా వంటి దేశాల్లో ఆర్థిక నేరగాళ్లకు కఠిన శిక్షలు విధిస్తున్నారని, మన దేశంలో కూడా అలాంటి చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. నాయకుడు ఫలాలతో నిండిన వృక్షంలా ఉంటూ, తన స్వార్థం కాకుండా ఇతరుల ఆకలి తీర్చాలని పల్లా హితవు పలికారు. ఓర్పు, సహనంతో పనిచేస్తే సరైన సమయంలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, చంద్రబాబు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం, భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం టీడీపీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను నైతికంగా తిప్పికొడుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ, ప్రజారంజక పాలన అందించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు.

పెన్ పవర్ ప్రకాశం

# పద్మ అవార్డ్స్ కొరకు నామినేషన్లు ఆహ్వానం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 09**

భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26 వ తేదీ నాడు జాతీయ స్థాయిలో వివిధ అంశములలో ఆర్ట్ (కళారంగం),విద్య.. సాహితీ రంగం, క్రీడా రంగం, వైద్యం, సామాజిక సేవ, సైన్స్.. ఇంజనీరింగ్, ప్రజా సంబంధాలు, పౌర సేవలు, తయారీ.. సేవా రంగం మొదలగు రంగాల్లో ఉత్తమ సేవను.. ప్రతిభ కనబరచే కార్యక్రమాలు చేపట్టిన వారికి పద్మ అవార్డులు అనగా పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ మొదలగు అవార్డుల ప్రధానం చేయడం జరుగుతుందని ముఖ్య కార్యనిర్వహణాధికారి, స్టెప్ వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.కావున జిల్లా ప్రజలందరూ పై తెలిపిన అంశాలలో వారు చేసిన విశేష కృషిని తెలియజేయుచు, వారి సేవలను గుర్తింపుగా పద్మ అవార్డుల కొరకు తమ వివరములను వెబ్ సైట్ నందు తేదీ:31.05.2025 లోగా నమోదు చేసుకొని ధరఖాస్తును, ఇతర వివరములను ముఖ్య కార్యనిర్వహణాధికారి, స్టెప్.. జిల్లా యువజన సంక్షేమ శాఖ, ఒంగోలు కార్యాలయములో ఈనెల 31వ తేదీలోగా ధృవపత్రములతో మూడు కాపీలు సమర్పించాలని కోరారు. ఇతర వివరాల కొరకు కార్యాలయపు పనివేళలలో స్వయముగా కానీ లేదా ఫోన్ నెంబర్ 9182891095 ద్వారా తెలుసుకొనవలసినదిగా కోరారు.

# అభివృద్ధి పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**-గ్రామీణ రహదారులకు మహర్దశ**
**-3.80 కోట్లతో నియోజకవర్గంలో ప్రారంభం కానున్న రహదారుల నిర్మాణం**
**- హైవేపై ప్రమాదాల నివారణకు చర్యలు**
**-పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి**
**-సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 37 మంది బాధితులకు 42,40,021 చెక్కులు పంపిణీ**
**-ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**








**కందుకూరు పెన్ పవర్, మే 9**

రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో పనిచేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 15వ తేదీన కందుకూరు నియోజకవర్గం విచ్చేసిన సందర్భంగా దూబగుంట నుంచి కోవూరు గ్రామం వరకు రోడ్డు నిర్మాణం కొరకు 80 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని ఈ పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని, అదేవిధంగా గ్రామీణ రహదారి పనుల కొరకు నాబార్డ్ నిధులు ద్వారా 3 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. కేవలం సంక్షేమ కాదు అభివృద్ధి చేసి చూపించేందుకు కూడా కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైవేపై ప్రమాదల నివారణకు కందుకూరు పోలీస్ శాఖ అధికారులు, ఆర్టీవో హైవే అధికారులతో మాట్లాడటం జరిగిందని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసేందుకు చర్యలను తీసుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. 37 మంది లబ్ధిదారులకు 42,40,021 లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాకుండా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సహాయం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. మీ కుటుంబానికి ఆసరాగా ఇంటి పెద్దగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నియోజకవర్గ బాధిత కుటుంబాలు తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, అల్లం వెంకటేశ్వర్లు, గోచిపాతల మోషే, కూనం నరేంద్ర, పొడపాటి మహేష్, సవిడిబోయిన వెంకటకృష్ణ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 11నుంచి గిద్దలూరు కొండపై...
## శ్రీలక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు





**గిద్దలూరు, పెన్ పవర్ ,మే 9**

గిద్దలూరు పట్టణంలో కొండపై వెలసిన శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఈ నెల 11వతేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ,ఉత్సవ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతియేటా వైశాఖ మాసంలో ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ నెల 11వతేదీ ఆదివారంనాడు 6గంటలకు ధ్వజారోహన కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలకు వేద పండితులు శ్రీకారం చుడతారు. స్థానిక రేడియో బావి శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నుంచి ఉత్సవ మూర్తులను అగ్నిసేవతో ఊరేగింపుగా కొండపైకి తరలిస్తారు. ఆదివారం రాత్రి 7.05 గంటలకు కొండపై ఆలయ ప్రాంగణంలో స్వామి ఇరువురు దేవేరుల కల్యాణం నిర్వహిస్తారు. 12వ తేదీ సోమవారం రాత్రి 7గంటలకు గరుడోత్సవం, ఊయల సేవ ఉంటుంది. 13వతేదీ మంగళవారం సాయంత్రం ధ్వజావరోహనం చేసిన అనంతరం స్వామి దేవేరుల ఉత్సవ మూర్తులతో గ్రామోత్సవం నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు దాతల సౌజన్యంతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలుంటాయి. అల్పాహారం, అన్న ప్రసాద వితరణ చేస్తారు. ఉత్సవంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, పుష్పలీల దంపతులు హాజరవుతారు.

# ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 09**

వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకుని ఇళ్ల నిర్మాణాల్లో స్పష్టమైన పురోగతి ఉండేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం ప్రకాశం భవనములోని గ్రీవెన్స్ హాలులో హౌసింగ్ పథకముపై సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీన సామూహికంగా గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందున జిల్లాలో లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. ముఖ్యంగా ఆప్షన్ - 3, పీఎం జన్ మన్ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పిఎం జన్ మన్ ఇళ్ళ నిర్మాణంలో పురోగతిని నేరుగా ప్రధానమంత్రి కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం అదనముగా ఆర్థిక సహాయం చేస్తున్నందున ఈ డబ్బులను కేవలం ఇళ్ల నిర్మాణాలకే లబ్ధిదారులు ఉపయోగించుకునేలా చూడాలని అధికారులకు ఈ సందర్భంగా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఇది కేవలం హౌసింగ్ డిపార్ట్మెంట్ పని అంటూ ఎంపీడీవోలు తేలికగా తీసుకుంటే ఊరుకోనని ఆమె హెచ్చరించారు. మండల స్థాయి ప్రత్యేక అధికారులు కూడా ఈ విషయంపై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, జడ్పీ సీఈవో చిరంజీవి, మండలాల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఈ.ఈ.లు, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.ఈ.లు పాల్గొన్నారు.

**ఆధార్ కార్డుల జారీలో నిర్లక్ష్యం తగదు...:** ఆరేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డులు జారీ చేసేలా చూడడంలో నిర్లక్ష్యం తగదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. సంబంధిత అధికారులతో శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాల్లో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి చిన్నారికి ఆధార్ కార్డు ఉండాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి సమీక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ దృష్ట్యా జనన ధ్రువీకరణ పత్రం ఉన్న చిన్నారులకు తక్షణమే ఆధార్ కార్డుల జారీ కోసం వివరాలను నమోదు చేయించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ వివరాల నమోదు కోసం చిన్నారులను ప్రత్యేక శిబిరాలకు తరలించి, పోస్ట్ ఆఫీసులు, కామన్ సర్వీస్ సెంటర్లలోని సిబ్బందిని అక్కడకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జనన ధ్రువీకరణ పత్రాలు లేని చిన్నారులు గుర్తించి వారు జన్మించిన ఆసుపత్రుల వివరాలు తెలుసుకొని ఏ విధంగా జనన ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చో వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. మండల స్థాయి ప్రత్యేక అధికారులు కూడా క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లినప్పుడు ఆయా విషయాలను సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా సచివాలయాల ద్వారా అందే సేవలు " మనమిత్ర " యాప్ లో కూడా అందుబాటులో ఉన్నాయని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. " శక్తి " మొబైల్ యాప్ ను అందరూ డౌన్లోడ్ చేసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, మండలాల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సిడిపిఓలు పాల్గొన్నారు.

**వల్నరబుల్ చిన్నారుల గుర్తింపు సర్వే నిర్వహించాలి...:** దుర్బలమైన ( వల్నరబుల్ ) చిన్నారుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇలాంటి పిల్లల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా జిల్లాలో ' బంగారు బాల్యం ' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. శుక్రవారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగారు బాల్యం కార్యక్రమ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. ఇందుకోసం దుర్బలమైన పిల్లల వివరాలను సేకరించేందుకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మొబైల్ , వెబ్ యాప్ ను రూపొందించినట్లు ఆమె చెప్పారు. ఈ యాప్ లో పొందుపరిచిన వివరాలను, దీని పనితీరును బంగారు బాల్యం నోడల్ ఆఫీసర్ గిరిధర్ శర్మ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాచర్ల మండలంలో ఇప్పటికే ఈ సర్వేను సమర్థవంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇతర మండలాల్లో కూడా సర్వే చేయాల్సి ఉన్నందున ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్వరలోనే డివిజన్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలను సమ్మిళితం చేసి దుర్భలమైన పిల్లలకు, వారి కుటుంబాలకు సమర్థంగా అవి అందేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. తద్వారా ఆయా కుటుంబాలు పేదరికం నుంచి బయటపడేలా, దుర్భలమైన పిల్లలు కూడా ఎలాంటి వేధింపులు, దోపిడీకి గురికాకుండా సాధికారత దిశగా ఎదిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తాజాగా పీ-4 కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని ఆమె ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ' బంగారు కుటుంబా'లకు సహాయం చేసేలా ' మార్గదర్శ ' కులను కూడా ఇదే సమయంలో గుర్తించాలన్నారు. బంగారు కుటుంబాల పై మండలాల ప్రత్యేక అధికారులు కూడా మరింత దృష్టి పెట్టి సమీక్షించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండలాల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, సిడిపిఓలు పాల్గొన్నారు.





## పొదిలిలో పోలీసుల తనిఖీలు





**పొదిలి, పెన్ పవర్, మే 9**

దేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న యుద్ధ వాతావరణం పరిస్థితుల దృష్ట్యా పొదిలిలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన ఆధ్వర్యంలో పట్టణ శివారులోని మార్కాపురం అడ్డరోడ్డు ప్రాంతంలో గురువారం రాత్రి వాహనాల తనిఖీలు జరిగాయి పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్సై వేమన చెప్పారు అలాగే ఎవరైనా అనుమానితుల కదలికలను గమనించిన, అనుమానస్పద సంఘటనలు దృష్టికి వచ్చిన వెంటనే ఆయా సమాచారాన్ని తమ దృష్టికి తీసుకొని వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఎస్ ఐ వేమన విజ్ఞప్తి చేశారు

## శ్రీ మడియాలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన “రజక కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి సావిత్రమ్మ



**గిద్దలూరు పెన్ పవర్ మే 9**

గిద్దలూరులో పర్యటించిన రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి (అడ్వకేట్) గిద్దలూరు(రజకుల కుల దైవం) శ్రీ మడియాలేశ్వర స్వామిని దర్శించుకొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు రజక సంఘం నాయకులు శ్రీ మడియాలేశ్వర స్వామి ఆలయం ఆవరణలో ఆమెను ఘనంగా సన్మానించారు. చైర్మన్ సావిత్రమ్మ మాట్లాడుతూ భారత దేశ సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి దేశ భద్రత కోసం, ప్రజల ప్రాణాలను రక్షించడం కోసం పాకిస్తాన్ తో తలపడుతూ పోరాటం చేస్తున్న సైనికుల కోసం మడియాలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించానన్నారుల దేశం ,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామిని వెడుకున్నానని తెలిపారు.

## గిద్దలూరు యాదవులు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం అన్నదాన సత్రానికి విరాళం



**గిద్దలూరు పెన్ పవర్ మే 9**

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బ్రహ్మంగారి మఠం లో స్థాపించిన యాదవ సంఘానికి గిద్దలూరు, పరిసర ప్రాంత యాదవ కుటుంబీకులు అందరూ తమ వంతుగా విరాళాలను సేకరించి బ్రహ్మోత్సవాలలో ఒక రోజైన శుక్రవారం బ్రహ్మంగారి మఠం వెళ్లి సేకరించిన విరాళాలు రు 26,000 లను రాష్ట్ర యాదవ సంఘం నాయకులు ఒబిలిపోయిన వెంకటయ్య యాదవ్ , గిద్దలూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఈ పి గంగయ్య యాదవ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ నంద్యాల శ్రీనివాసులు యాదవ్, హెడ్మాస్టర్ చెల్లా రమేష్ యాదవ్ టీచర్ ఎం గురవయ్య యాదవ్ యాదవ్ లు కలసి సంఘం అన్నదాన సత్రం పెద్దలకు అందించడం జరిగినది.

## గిద్దలూరు శాఖ గ్రంథాలయఅభివృద్ధి కమిటీఎన్నిక

**గిద్దలూరు పెన్ పవర్ మే 9**

గిద్దలూరు శాఖ గ్రంథాలయం అభివృద్ధి నూతన కమిటీని శుక్రవారము నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. గౌరవాధ్యక్షులుగా శివాపురం ఆంజనేయులు, అధ్యక్షులుగా బీరం రామిరెడ్డి,ఉపాధ్యక్షులుగా రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి మధుసూదన్ రావు , కార్యదర్శిగా ఫరూక్,ట్రెజరర్ పిడతల వెంకటరామి రెడ్డి,గౌరవ సలహాదారులుగా గంజి వీరయ్య , గోటిక రవీంద్రా రెడ్డి, ముప్పూరి కాశీశ్వర్ రావు, దగ్గుపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్,బుసిరెడ్డి నారాయణరెడ్డి లను ఎన్నుకోన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

# వీరపుత్రుడు పవన్ కళ్యాణ్ త్యాగం దేశానికి గర్వకారణం

## ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి









**పీసీపల్లి పెన్ పవర్ మే 9**

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్ట ప్రాంతంలో మావోయిస్టుల దాడిలో ప్రాణాలు అర్పించిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ నూకతోటి పవన్ కళ్యాణ్ (22) వీర మరణం పొంది దేశానికి గౌరవం తీసుకువచ్చారని కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. పవన్ కళ్యాణ్ స్వగ్రామమైన పెదచెర్లోపల్లి మండలం కొత్త ముద్దపాడులో ఆయన భౌతికకాయానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సేవలో ప్రాణత్యాగం చేసిన వీరపుత్రుడు పవన్ కళ్యాణ్ %--% ఆయన త్యాగం దేశానికి గర్వకారణం అని అన్నారు. ఇటువంటి ధైర్యవంతుల త్యాగం దేశానికి ప్రేరణ. పవన్ కళ్యాణ్ వంటి వీరపుత్రుడిని కనడం వారి తల్లిదండ్రులకు ఓ అద్భుతమైన గౌరవం అని అన్నారు. అంత్యక్రియల్లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, పోలీసు అధికారులు, గ్రేహౌండ్స్ బృందం, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా వారి కుటుంబానికి మద్దతుగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్ కి చివరి వీడ్కోలు పలికారు. పవన్ కళ్యాణ్ మరణవార్త విన్న గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది.

## త్రాగునీటి సమస్యకు తావివ్వద్దు - జిల్లా కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 09**

జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలతో, మునిసిపల్ కమిషనర్లతో సమావేశమై వేసవిలో త్రాగునీటి సరఫరా పై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎక్కడా ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడరాదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అందు కనుగుణంగా వేసవిలో సురక్షిత త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించేందుకు రక్షిత త్రాగునీటి పథకాలలోని ఫిల్టర్ బెడ్స్ కు మరమ్మత్తులు చేయించాలన్నారు. అందుకవసరమైన నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బోర్ వెల్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించాలన్నారు. ఈ నెల 15వ తేదీ నుండి త్రాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేస్తున్నందున, జిల్లాలోని అన్ని గ్రామాలలోని త్రాగునీటి వనరులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లా లో ఎక్కడా త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు ఓవర్ హెడ్ ట్యాంకులను, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు లను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పంచాయతీ



రాజ్, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్, జిల్లా పరిషత్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల త్రాగునీటి అవసరాల కోసం ఒంగోలు జల్ శక్తి కేంద్రంలో 9618055155 టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్ అవగాహన కొరకు రూపొందించిన వాల్ స్టికర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, డిపిఓ వెంకట నాయుడు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు తదితర పాల్గొన్నారు.

## పొదిలిలో సీఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు



**పొదిలి, పెన్ పవర్, మే 9**

పొదిలి లో పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ముమ్మరంగా వాహనాల తనిఖీలు జరిగాయి పట్టణ శివారులోని మార్కాపురం అడ్డ రోడ్డు ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు ప్రస్తుతం దేశంలో నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దామోదర్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు అలాగే ఎక్కడైనా అనుమానాస్పద కదలికలు ఉన్నా, అనుమానాస్పద సంఘటనలు తెలిసినా, వెంటనే వాటికి సంబంధించిన సమాచారాన్ని తమకు తెలియజేసి సహకరించాలని సిఐ వెంకటేశ్వర్లు కోరారు ఈ కార్యక్రమంలో పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ మీ వేమన, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, త్రాగు నీరు పై జిల్లా కలెక్టర్ సమీక్ష



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 09**

గ్రామ స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు ప్రజలకు సురక్షితమైన త్రాగు నీరు అందించేలా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలతో సమావేశమై జిల్లా లో జరుగుచున్న పంచాయతీ రాజ్ కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు ప్రజలకు సురక్షితమైన త్రాగు నీరు అందించేలా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 3వ శనివారం ప్రతి నెలా ఒక్కో అంశంతో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో నిర్మించిన చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాలు పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి 250 కుటుంబాలకు క్లాప్ మిత్ర లను నియమించడం జరిగిందని, గ్రామాలలో చెత్త సేకరణ విధులు ఖచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకు ల క్లీనింగ్ ప్రక్రియ 15 రోజుకొకసారి ఖచ్చితంగా జరిగేలా చూడటంతో పాటు బ్లీచింగ్ తగిన మోతాదులో కలిపేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఉపాధి కల్పన



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 09**

ఒంగోలు కర్నూలు రోడ్ కు చెందిన క్యాన్సర్ పేషెంట్ శెట్టి ప్రమీల జీవనోపాధి నిమిత్తం సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మండవ నటరాజ్ ఆర్థిక సహాయం తో పండ్ల తోపుడు బండిని సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ అందించారు. శుక్ర వారం జరిగిన ఈ కార్యక్రమంలో మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ట్రస్ట్ తరపున వైద్య, వైద్యం, జీవనోపాధి నిమిత్తం ట్రస్ట్ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారుడు మండవ సుబ్బారావు, ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్ భాష తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాలువ పై బ్రిడ్జిని పరిశీలించిన

# మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**త్రిపురాంతకం పెన్ పవర్ మే 09**

త్రిపురాంతకం మండలం నుండి యర్రగొండపాలెం వెళ్ళే మార్గంలో బాల త్రిపుర సుందరిదేవి ఆలయానికి సమీపంలో కెనాల్ పై ఉన్న ఇరుకు బ్రిడ్జిని నేడు పరిశీలించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి ఇరుకుగా ఉండడంతో వాహనాల రాక రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని.. డబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపడితే వాహనాల రాకపోకలకు సులువుతుందని ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చిన



## నేడు గుడ్లూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గుడ్లూరు, పెన్ పవర్, మే 09**

రెండవ శనివారం సాధారణ మరమ్మత్తుల్లో భాగంగా నేడు అనగా 10వ తేదీ గుడ్లూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాయకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ మధుబాబు శుక్రవారం తెలియజేశారు. ఈ మరమ్మత్తుల వలన గుడ్లూరు సబ్టేషన్ పరిధిలో ఉన్న గుడ్లూరు టౌన్, గుళ్ళపాలెం, కొత్తపేట, బసిరెడ్డిపాలెం, చెంచిరెడ్డిపాలెం, మొగుళ్ళూరు గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు. మరమ్మతులు అనంతరం వ్యవసాయానికి 9 గంటల కరెంటు ఇవ్వబడునని ఏఈ తెలియజేశారు.



# ఉపాధి హామీ పనుల మొబిలైజేషన్ పై శ్రద్ధ పెట్టాలి

## - జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 09**

ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతితో పాటు లేబర్ మొబిలైజేషన్ పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, మండల ప్రత్యేక అధికారులను, ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, డ్వామా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఫారం పాండ్స్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పుర్తిచేయాలన్నారు. మే మాసాన్ని ఫారం పాండ్స్ మాసంగా ప్రకటించడం జరిగిందని, ఈ మాసంలో 1680 ఫారం పాండ్స్ నిర్మాణాలు పూర్తీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఈ నెలాఖరు నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పూర్తీ చేసేలా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా లేబర్ మొబిలైజేషన్ పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు కూలీలకు రోజువారి సగటు వేతనం పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. లేబర్ మొబిలైజేషన్ లో కొనకనమిట్ల, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, వెలిగండ్ల మండలాలు లక్ష్య సాధనలో వెనుకబడి వున్నాయని, సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు లేబర్ మొబిలైజేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 1,376 పశువుల నీటి తోట్టెల నిర్మాణాలు మంజూరు కాగా, ఇప్పటి వరకు 1080 నిర్మాణాలు పూర్తీ చేయడం జరిగిందని, మిగిలినవి రెండు రోజుల్లో పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసెఫ్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఏపిడిలు, ఏపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దద్దాల జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

### గంగసాని హుస్సేన్ రెడ్డి -వైసిపి మండల కన్వీనర్



**పామూరు, పెన్ పవర్, మే9**

కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ 43వ జన్మదిన వేడుకలను పట్టణంలోని వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయం లో ఉదయం 9.30 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను గంగసాని హుస్సేన్ రెడ్డి కోరారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిను కలిసిన గుంటగాని- పేతురు

**పెన్ పవర్ పామూరు మే 9**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి తాడేపల్లి లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత రైతు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని. పేతురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం బుడ్డారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన యెహోవా ప్రార్థన మందిరంను ఈనెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగు ప్రారంభత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగినది. మరియు ఇదే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ కట్ట పోగు బసరాజు గారిని కూడా ప్రార్థన మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని. పేతురు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారందరికీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి. శ్రీదేవి స్పందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి మన కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నా నని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేతురు ఉండవల్లి. శ్రీదేవి కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత రైతు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని. పేతురు , ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గుంటగాని. మత్తయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురహరి శ్రీనివాసులు, విజయవాడ టౌన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ , కనిగిరి టౌన్ అధ్యక్షులు డేవిడ్ , మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## సాగర్ కాలువ పై బ్రిడ్జిని పరిశీలించిన

# మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**త్రిపురాంతకం పెన్ పవర్ మే 09**

త్రిపురాంతకం మండలం నుండి యర్రగొండపాలెం వెళ్ళే మార్గంలో బాల త్రిపుర సుందరిదేవి ఆలయానికి సమీపంలో కెనాల్ పై ఉన్న ఇరుకు బ్రిడ్జిని నేడు పరిశీలించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి ఇరుకుగా ఉండడంతో వాహనాల రాక రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని.. డబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపడితే వాహనాల రాకపోకలకు సులువుతుందని ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చిన యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు.ఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మేకల వల్ల రాజు, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, డీసీ ప్రెసిడెంట్ చలమయ్య, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఒంగోలు ధర్నాకు భారీగా తరలివెళ్లిన ఏపీటీఎఫ్ నాయకులు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 9**

అన్ని ప్రాథమిక పాఠశాల ల్లో 1 నుండి 5 తరగతులు ఉండే విధంగా మోడల్ ప్రాథమిక పాఠశాలలు లేదా బేసిక్ ప్రైమరీ స్కూల్స్ మాత్రమే ఉండాలని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లు ను కొనసాగించాలని, సి యస్ పురం మండలం లోని అన్ని యూపీ స్కూల్స్ కొనసాగించాలని, 1 నుండి 5 తరగతులు హై స్కూల్ కు అనుసంధానం చేసే విధానం విరమించుకోవాలనే తదితర డిమాండ్ ల సాధన కోసం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ రోజు ఒంగోలు కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమం లో సి యస్ పురం మండలం ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని విజయవంతం చేసినట్లు ఏపీటీఎఫ్ చంద్రశేఖరపురం మండల శాఖ అధ్యక్షులు తోట శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు . ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ అరత కలిగిన అన్ని యూపీ స్కూల్స్ కొనసాగించాలని,ఉన్నత పాఠశాలలో 45 మంది దాటినచోట రెండవ సెక్షన్, ఆపై ప్రతి 35 మందికి అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలని , ప్రతి ప్రాథమిక పాఠశాల కు 2 ఎస్ జి టి పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న 3 డిఏ లు విడుదల చేయాలని, 12 వ పి ఆర్ సి ప్రకటన విడుదల చేయాలని, 30% మధ్యంతర భృతి చెల్లించాలని, 11 వ పి ఆర్ సి ఆర్థిక బకాయిలు విడుదల చేయాలనీ, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలని, తెలుగు మీడియం కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా కార్యక్రమం లో సి యస్ పురం నాయకులు జి మల్లికార్జున రాజు, బి శివ ప్రసాదా చారి, జి సుప్రజ, ఐ శిరీష, డి సుబ్బరాయుడు, పి ఏడుకొండలు, గాలి రవీంద్ర, జి హరిబాబు, కె చెన్నయ్య, బి చిన్న నారాయణ, యన్ గంగాధర్, జి లక్ష్మణ్ కుమార్, బి శ్రీనివాసులు, యస్ యం షరీఫ్, టీ రమేష్, సయ్యద్ ఖాజా రహం తుల్లా, పెంచల నరసయ్య, పి ఓలేశ్వర రావు, యన్ వెంకటరావు , షేక్ మాలిక్, కె బాల కోటయ్య తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## మాలకొండలో నేడు జరుగు కార్యక్రమాలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 9**

మాలకొండలో వెలసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మినరసింహస్వామి వారి ఆలయంలో నేడు నిర్వహించనున్న పూజా కార్యక్రమాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఉదయం 4 గంటల నుండి 4.30వరకు తిరుమంజనం, 4.30 నుండి 5 గంటలకు వరకు పుష్పాలంకరణ, 6 గంటల నుండి 12 గంటల వరకు అష్టోత్తర పూజా, 12 నుండి 12.30 వరకు నివేధన. యధావిధిగా 12.30 నుండి 5 గంటల వరకు సహస్ర నామార్చన పూజ,5.30 నుండి దేవాలయ శుద్ధి. అనంతరం ఆలయ తలుపులు మూసివేత. లక్ష్మిదేవి ఆలయంలో ఉదయం 4.30 నుండి 5 గంటల వరకు పుష్పాలంకరణ, 5 నుండి 12గంటల వరకు కుంకుమార్చన 12 నుండి 12.30 వరకు నివేధన 12.30 నుండి 5.30 వరకు యధావిధిగా కుంకుమార్చన పూజా కార్యక్రమంలో జరుగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.

## కాళికా దేవి ఆలయంలో బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు



**గిద్దలూరు పెన్ పవర్ మే 9**

గత నెల 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాం లో హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులలో మరణించిన మన భరతమాత ముద్దుబిడ్డలు పై జరిగిన ఉగ్రదాడి ప్రతీకారంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం , మన దేశ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సారధ్యంలో పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై విరోచిత దాడులు చేసి వందమంది ఉగ్రవాదులు మట్టు పెట్టారు. ఈ నేపథ్యంలో మన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ బలగాలకు, మన దేశ రక్షణ వ్యవస్థకు మద్దతుగా గిద్దలూరు పట్టణంలోని వీరన్న బావి సమీపంలోని కాళికా దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు ను బిజెపి నాయకులు శుక్రవారం నాడు నిర్వహించార ఈ కార్యక్రమంలో తిరుపతయ్య ఆర్ఎస్ఎస్ ప్రచారక్ ప్రాంత గ్రామీణ వికాస్ సంయోజక్, పోల్ల నాగభూషణ్ రెడ్డి గిద్దలూరు ఎంఈఓ 2,పంట శివ మల్లారెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రకాశం జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్., విశ్వహిందూ పరిషత్ భూపాల్ రెడ్డి, సురబయ్య, ఖాదర్ వలీ, గిద్దలూరు బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి, దూదేకుల బాదుల్లా, గిద్దలూరు సుబ్బరాయుడు, పి. మల్లికార్జున, బడకురువ పాండు, ముప్పూరు శీను,మరియు బిజెపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ.కామాక్షి సమేత విశ్వేశ్వరస్వామి దేవస్థానంకు కదిరి బాబురావు 4 లక్షలు విరాళం



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 9**

సిఎస్ పురం మండలం లోని రేగులచెలక పంచాయతీ లోని గణేశునిపల్లి గ్రామంలో నూతనంగా శ్రీ ఇష్ట కామాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానం నిర్మిస్తున్నారు. ఈ దేవస్థానం నిర్మాణానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు 4 లక్షలు (నాలుగు లక్షల రూపాయలు) విరాళం ఇచ్చారు. ఈ విరాళాన్ని కదిరి బాబురావు సోదరుడు కదిరి పార్థసారథి శుక్రవారం దేవస్థానం కమిటీ సభ్యులు కుక్కా తిరుపతయ్య ,సాదు వెంకటేశ్వర్లు,రామస్వామి కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, మాజీ ఎంపిటిసి లు మునగల నారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి, తీకెనం బాబురావు,పులి శేఖర్ రెడ్డి, మాల్యాద్రి రెడ్డి ,వెంకటనారాయణ రెడ్డి ,పట్నం తిరుపతయ్య,నున్నా నారాయణ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల అభివృద్ధి చెందేలా కిశోరి వికాసం



**పుల్లల చెరువు పెన్ పవర్ మే 9**

కిశోరి వికాసం-2 కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందనీ మానేపల్లీ అంగన్వాడీ కార్యకర్త సుబ్బారత్నం అన్నారు.శుక్రవారం మానేపల్లీ అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త సుబ్బారత్నం మాట్లాడుతూ, కిశోరి వికాసం పునఃప్రారంభం రాష్ట్రంలోని ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని ఆమె అన్నారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు.కిశోరి బాలికలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాలా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరముందని అంగన్వాడీ కార్యకర్త అన్నారు.మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు, ప్రపంచానికి సవాళ్లుగా నిలుస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు సరైన అవగాహనతో సమిష్టి కృషి అవసరమన్నారు. బాలికలు అన్ని విధాలా ఎదగడానికి వున్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. డ్రాప్ అవుట్స్ తిరిగి చదువుకొనేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం పై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుబ్బారత్నం, కమలమ్మ, సుజాత,కిశోరి బాలికలు పాల్గొన్నారు.

# టిటిడిసిలో పలు అంశాలపై సిబ్బందికి శిక్షణ






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 09**

టిటిడిసి ట్రైనింగ్ నందు ప్రకాశం జిల్లాలోని 38 మండలాలలోని సిబ్బందికి డిఆర్డీఏ ప్రాజెక్ట్ డైరక్టర్, టి.నారాయణ, ( ఏసీ, ఏపియం అండ్ సిసి) లకు శుక్ర వారం శిక్షణ, రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. సంస్థాగత నిర్మాణము ( ఐబి) విభాగంలో వున్న పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశించారు. జిల్లా లోని అన్ని ఎస్ హెచ్ జె అటెండెన్స్ జిఈఓ ఫెన్సింగ్ అండ్ సంఘ సభ్యుల ఫేషియల్ రిజిస్ట్రేషన్ నమోదు ఈనెల 30 వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నమోదు సంఘం యొక్క సభ్యుల సమాచారం, సంఘ నిల్వలు, అప్పులు వివరాలు నమోదు చేసి ఆ వివరాలు సర్వర్ కు పంపాలని తెలిపారు. ఇక నుండి జరిగే సంఘ సమావేశాలు, హాజరు అంతా జిఈఓ ఫెన్సింగ్ అండ్ ఫేషియల్ రిజిస్ట్రేషన్ ద్వారా జరుగుతాయని తెలిపారు. అన్ని మండలాలు ఏ గ్రేడ్ లోకి రావాలని,ఎస్ హెచ్ జి గ్రేడింగ్ లోకోస్, సిఐఎఫ్ రికవరీ లో కూడ ముందంజలో వుండాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ గ్రామ, మండల స్థాయిలో ఎస్ హెచ్ జి మీటింగ్ లకు హాజరు కావాలని, సిబ్బంది కూడ ఫేషియల్ రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. ఈ శిక్షణకు డిపియం - ఐబి నరసింహారావు, డిపియం- బిఎల్ సనిత,డిపియం ఫైనాన్స్ కృపారావు, డిపియం ఎస్ ఎస్ క్రిష్ణ కుమారి, ప్రకాశం జిల్లాలోని అందరు సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువులు వాడి భూసారం పెంపొందించుకోవాలి -ఎఓ మహమ్మద్

**అర్థవీడు, పెన్ పవర్ , మే 9**

పచ్చిరొట్ట ఎరువులు వాడి భూసారం పెంపొందించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్కే మహమ్మద్ అన్నారు.

మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ తమ భూమిలోని సేంద్రియ పదార్థం పెంపొందించుకోవాలని అలాగే రసాయనిక ఎరువుల ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలియజేశారు. జనుము జీలుగా, పిల్లి పెసర విత్తనాలను మండలంలోని రైతులకు అందజేయుటకు సిద్ధంగా ఉంచామని రైతు సోదరులందరూ తమ యొక్క రైతు సేవ కేంద్రంలో సంప్రదించి వీటిని తీసుకోవచ్చని తెలియజేశారు . ఈ విత్తనాలను 50 శాతం రాయితీలో ప్రభుత్వం వారు ఇస్తున్నారని, జనుము 10 కేజీల ప్యాకెట్ 1090 రూపాయలు పూర్తి ఖరీదు అయితే రాయితీ పోను మిగతా రూ 545లు చెల్లించవలసి ఉంటుందని, జీలుగా 10 కేజీల ప్యాకెట్ 1230 రూపాయలు పూర్తి ఖర్చు అయితే రాయితీపను 615 రూపాయలు రైతు చెల్లించవలసి ఉంటుందని, అలాగే పిల్లి పెసర ఎనిమిది కేజీల ప్యాకెట్ పూర్తిగా 1440 రూపాయలు అయితే రాయితీ పోను 720 రూపాయలు రైతు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. అలాగే మూడు రకాల విత్తనాలు కలిపి ఒక కిట్ రూపంలో 10 కేజీలు 50% రాయితీపై రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఈ కిట్టు ఖరీదు 1290 అయితే రాయితీపను 648 రూపాయలు రైతు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.

# అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి డేటా వెరిఫికేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎంఏవో రవికుమార్

**రైతు వ్యవసాయ ఖర్చులకు రూ:20,000 ఇవ్వనున్న ప్రభుత్వం.**

**రైతులు ఆధార్, భూమి వివరాలతో రైతుసేవాకేంద్రం సహాయకులను కలవాలని సూచన.**

**డేటా వెరిఫికేషన్ కు మే-20వ తేదీ వరకు గడువు.**







**గుడ్లూరు, పెన్ పవర్, మే 09**

అన్నదాత సుఖీభవ పథకం 2025కు సంభందించిన మార్గదర్శకాల అనుసారం చేవూరు, రావూరు రైతు సేవా కేంద్రాలను సందర్శించి గ్రామ వ్యవసాయ సహాయకులు డేటా వెరిఫికేషన్ చేసే విధానాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం.ఏ.ఓ రవికుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగినదన్నారు. సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ:14,000లు, కేంద్ర ప్రభుత్వం రూ:6,000లు చొప్పున మొత్తం రూ:20,000 రూపాయలు సాగు ఖర్చుల కొరకు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో దీనికి సంబంధించిన డేటా వెరిఫికేషన్ మే నెల 20వ తేదీ వరకు ఆన్లైన్లో అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రైతు సేవ కేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ స్కీము నందు ఒక సంస్థకు సంబంధించిన భూములు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు అనగా (జిల్లా పరిషత్ చైర్మన్ ,మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీస్ మొదలైన వారు) ఉద్యోగస్తులు ,రిటైర్ అయిన ఉద్యోగస్తులు(పదివేలపైన పెన్షన్ తీసుకునేవారు), (4 వ తరగతి ఉద్యోగస్తులు తప్ప) ఆదాయపన్ను చెల్లించువారు, రిజిస్టర్ చేసుకుని ప్రాక్టీస్ చేస్తున్న వారు( వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్స్, ఆర్కిటెక్స్), నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ ( హౌస్ సైట్స్) గా కన్వర్ట్ అయిన రైతుల భూములు (ఒకవేళ రెవెన్యూ రికార్డులో అప్డేట్ అయినా కాకపోయినా) ఈ అన్నదాత సుఖీభవ స్కీమ్ కు అనర్హులు అవుతారన్నారు. వ్యవసాయ,ఉద్యాన, సెరికల్చర్ లో సాగుభూమి వున్న ప్రతి రైతు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు అవుతారన్నారు. అగ్రో ఫారెస్ట్రీ(సరుగుడు, జామాయిల్, ఎర్ర చందనం పెంపకం) ఉన్న పొలాలు అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులు అవుతారన్నారు. ఈ డేటా వెరిఫికేషన్ అనేది గ్రామస్థాయిలో వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుందని, ఈ డేటా వెరిఫికేషన్ తర్వాత ఆర్టీజీఎస్ పోర్టల్ లో డేటా రీ వాల్యు డేట్ అవుతుందన్నారు. ఫైనల్ లిస్ట్ మరల గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సహాయకులకు వస్తుందని, వారు ఫేషియల్ ఈ-కేవైసీ ద్వారా ఆయా రైతులను మరలా నమోదు చేసినట్లయితే వారు చివరకు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులవుతారన్నారు. కావున ప్రతి రైతు తమ తమ ఆధార్ మరియు భూమి వివరాలతో మీ పరిధిలోని రైతు సేవ కేంద్రం సహాయకులను కలిసి వివరాలను పరిశీలించుకోవాలని అని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలియజేశారు. తదనంతరం మండల తహశీల్దారు స్వర్ణ ను సంప్రదించి డేటా వెరిఫికేషన్ గురించి చర్చించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమములో చేవూరు , రావూరు గ్రామ వ్యవసాయ సహాయకులు రఘు, శైలజ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# వేసవిలో గర్భవతులు ఎండకు, వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలి

**డాక్టర్:ఎల్.సాయి ప్రియాంక -25 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు**





**గుడ్లూరు, పెన్ పవర్, మే 09:**

ఈ వేసవికాలంలో గర్భవతులు ఎండకు బయటకు వెళ్లకుండా, వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక మెడికల్ ఆఫీసర్ ఎల్.సాయి ప్రియాంక సూచించారు. స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ ఆరోగ్య కార్యక్రమం అయిన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా గర్భవతులకు వైద్యపరీక్షలు శుక్రవారం డాక్టర్ సాయి ప్రియాంక నిర్వహించారు. ఈ సంధర్భంగా మొత్తం 25 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ పరీక్షలలో నలుగురు హై రిస్క్ గర్భ వతులను గుర్తించి వారికి ఐరన్ మాత్రలు, అవసరమైన మందులు ఇవ్వడం జరిగినదని డాక్టర్ తెలిపారు. ఈ వేసవి కాలంలో గర్భవతులు ఎండకు తిరగకుండా వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని, అవసరమైతే ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రావాలని, ముఖ్యంగా పోషకాహారం తీసుకోవాలని అన్నారు. ఏ.ఎన్.ఎం లు, ఆశా కార్యకర్తలు మీ గృహములు దర్శించి నప్పుడు మీ ఆరోగ్య పరిస్థితిని వారికి తెలుపాలని, అవసరమైతే స్థానిక పీ.హెచ్.సీ నకు సంప్రదించి తగు ఆరోగ్య సేవలు, సలహాలు పొందాలని వారికి ఆరోగ్య అవగాహన కల్పించారు. అనంతరం గర్భవతులకు మజ్జిగ, అరటి పండ్లు, వేరుశనగ ముద్దలు ఇవ్వడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ భాస్కరరావు, పీ.హెచ్.ఎన్ వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం లు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో పాఠశాల సంసిద్ధత ఉత్సవం






**పుల్లల చెరువు పెన్ పవర్ మే 9**

విద్య ప్రారంభానికి ముందుగా చిన్నారుల్లో ఆసక్తి, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన పాఠశాల సంసిద్ధత ఉత్సవం పుల్లల చెరువు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ కె వెంకటేశ్వరావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శివలక్ష్మి, జిల్లా ఐటీసీ ప్రథమ్ కో-ఆర్డినేటర్ ఎస్ వెంకట్రావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా చైతన్యాన్ని గ్రామస్థాయిలో విస్తరించేందుకు గ్రామంలో విద్యా స్ఫూర్తిని కలిగించే ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగానే తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికల ద్వారా సమాచారం ఇచ్చి కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరారు. పూర్వ ప్రాథమిక విద్య పూర్తిచేసిన చిన్నారులు తమ తల్లిదండ్రుల సమక్షంలో రిజిస్ట్రేషన్ స్టాల్ వద్ద తమ వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం సమగ్ర అభివృద్ధి స్టాల్ వద్ద చిన్నారుల అభ్యాస నైపుణ్యాలను పరిశీలిస్తూ, వారు భవిష్యత్ విద్య కోసం సిద్ధంగా ఉన్నారా అన్న దానిపై సమగ్రంగా సమీక్ష చేశారు. కాగా కౌన్సెలింగ్ స్టాల్ ద్వారా తల్లిదండ్రులకు వారి పిల్లల బలాలు, మెరుగుపరచవలసిన ప్రాంతాలపై వివరమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె వెంకటేశ్వరావు, సూపర్ వైజర్ శివలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు ప్రథమ తరగతిలో చేరే ముందు వారు ఎటువంటి విషయాలను నేర్చుకోవాలి, దానికోసం తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు, విధానాలు గురించి స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారుల కోసం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. వారిని సత్కరించి, గుర్తింపు సర్టిఫికెట్లు అందజేశారు. చిన్నారుల నడక, గాన ప్రదర్శనలు, చిన్న చిన్న ప్రదర్శనలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తమ పిల్లల అభివృద్ధిని ప్రత్యక్షంగా చూసిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నర్రా శివలక్ష్మి,జిల్లా ఐటీసీ ప్రథమ్ కోఆర్డినేటర్ ఎస్ వెంకట్రావు, వి వసుంధర దేవీ ,అంగన్వాడీ కార్యకర్తలు,తల్లులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కిషోరీ వికాసం-వేసవికాలం సెలవులుపై పలుసూచనలు చేసిన సూపర్వైజర్ కామేశ్వరి



**గుడ్లూరు, పెన్ పవర్, మే 09:**

కిషోరీ వికాసం వేసవికాలంలో సెలవులు కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెట్టు సెక్టార్లో తెట్టు అంగన్వాడి సెంటర్లో కిషోరీ బాలికల గురించి చిన్న వయసులో వివాహాలు చేసుకోవడం వలన వచ్చే ఇబ్బందులు, అలాగే చిన్న వయసులో వివాహం చేసుకున్న వెంటనే గర్భవతి కావడం వలన వచ్చే సమస్యల మీద సూపర్వైజర్ కె.కామేశ్వరి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం చేసుకుంటే పుట్టే పిల్లలు కూడా అనారోగ్యంతో పుడతారని, తల్లి బిడ్డ ప్రాణానికి కూడా ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని ఆ సమయంలో వచ్చే ఆరోగ్య సమస్యలు దీర్ఘకాలంగా అనారోగ్య సమస్యలుగా మారతాయని, పుట్టే పిల్లలు కూడా అనారోగ్యంతో బాధపడతారని, కావున 19 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేసుకోవాలని లేకుంటే అనేక సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని ఆమె సూచించారు. అనంతరం వేసవి సెలవులలో పోషకాహార పంపిణీ గురించి సూపర్వైజర్ అంగన్వాడీ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కామేశ్వరితో పాటు మహిళా పోలీస్ స్రవంతి, ఆశావర్కర్ కె.మంజుల, అంగన్వాడీ కార్యకర్త పీ.ప్రసన్న , చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# నృసింహస్వామి జయంతి ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

## భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలి

## దేవస్థాన అధికారులతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 9**

మండలంలో అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆలయ పరిసరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ నెల 17వ తేదీ జరగనున్న జయంతి ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా భక్తులు భారీగా హాజరయ్యే అవకాశమున్నందున, వారి కోసం పకడ్బందీ అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే స్పష్టంచేశారు. ఈ జయంతి వేడుకలు వైభవంగా, భక్తులందరికీ సౌకర్యంగా ఉండేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

**భక్తుల సౌకర్యానికి ప్రత్యేక చర్యలు**

ఎమ్మెల్యే మాట్లాడుతూ, భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, శుభ్రత మరియు దర్శన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అదనంగా, ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. ఈ పనులు నాణ్యతతో పాటు సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి సాగర్ బాబు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ,పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, అయ్యవారి పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆవుల నరేష్, కూడలి భాస్కర్,కామినేని అశోక్, మేకల అశోక్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీ కొమరోలు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**33 కెవి ఫీడర్లో ఏర్పడిన సాంకేతిక లోపాలను నివారించేందుకు సరఫరా నిలిపివేత.**

**ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం.**

**కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు.**



**కొమరోలు పెన్ పవర్ మే 9**

కొమరోలు మండలంలో ఈ నెల 10వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. కొమరోలు సబ్స్టేషన్ లోని 33 కెవి ఫీడర్లో ఏర్పడిన సాంకేతిక లోపాలను నివారించడంతోపాటు, ఇటీవల వీచిన బలమైన గాలులకు దెబ్బతిన్న లైన్లను సవరించేందుకు వీలుగా శనివారం విద్యుత్ సరఫరాను శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపివేనున్నట్లుగా ఆయన తెలిపారు.కావున మండలంలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకుని తమకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు తెలిపారు.

## ప్రకాశం జిల్లా సరిహద్దులో ముమ్మరంగా వాహనాల తనిఖీ

**వాహనాలు తనిఖీ చేసిన కొమరోలు ఎస్సై నాగరాజు.**

**అక్రమంగా రాకపోకలు సాగిస్తున్న వాహనాలకు జరిమానా.**



**కొమరోలు పెన్ పవర్ మే 9**

ప్రకాశం జిల్లా ,వైఎస్ఆర్ కడప జిల్లాల సరిహద్దు అయిన తిమ్మారెడ్డి పల్లె బస్ స్టేజి వద్ద శుక్రవారం కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తమ సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా సరిహద్దులలో పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపట్టారు. అందులో భాగంగా కొమరోలు ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో శుక్రవారం ప్రకాశం జిల్లా సరిహద్దు అయిన తిమ్మారెడ్డిపల్లి బస్ స్టేషన్ సమీపంలో వాహన వాహనాల కార్యక్రమం చేపట్టారు. మైదుకూరు –తాటిచెర్ల ఆర్ అండ్ బి హైవే రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. వాహనాలలో అక్రమంగా ఏవైనా సామాగ్రి సరఫరా అవుతున్నదా,? కొత్త వ్యక్తులు ప్రయాణిస్తున్నారా? అనే కోణంలో అన్ని రకాల వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. అంతేకాక ఆర్సీలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలకు జరిమానా విధించారు .హెల్మెట్లు ధరించకుండా, లైసెన్సులు లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలను కూడా తనిఖీ చేసి వాటికి జరిమానాలు విధించారు. హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని లేనియెడల రెండవసారి పట్టి పడితే తప్పనిసరిగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అలాగే కార్లు తదితర వాహనాల్లో ముందు సీట్లు కూర్చున్న వ్యక్తులతో పాటు డ్రైవర్ కూడా తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని ఎస్సై నాగరాజు వాహనదారులకు చాలా సూచించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీ













**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 09**

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యంగా అంతర్గత భద్రత దృష్ట్యా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు, ప్రజలు ఎక్కువగా సంచరించే, నిరంతరం రద్దీగా ఉండే ప్రదేశాలలో పోలీస్ అధికారులు, సిబ్బంది, బీడీ టీమ్ డాగ్ స్క్వాడ్ సహాయంతో స్పెషల్ డ్రైవ్ లో జిల్లా అంతటా విస్తృతంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్ లు, బార్డర్ చెక్పోస్టులు ఇలా అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నామని భరోసా ప్రజలకు కల్పించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అసాంఘిక శక్తుల కదలికలను నియంత్రించడానికి తనిఖీలు మరింత పటిష్ట పరచడం జరిగింది. దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలన్నారు. ఒకవైపు వాహనాలు తనిఖీ చేస్తూనే పోలీసులు జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు గురించి తెలియచేస్తున్నారు. ఏమైనా అనుమానస్పదంగా బ్యాగులు, వ్యక్తులు మరియు ఇతర వస్తువులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 సమాచారం అందించాలని పోలీస్ అధికారులు తెలియజేశారు.

## పొదిలి ఉడుముల ఆసుపత్రిలో విజయవంతంగా అరుదైన ఆపరేషన్





**పొదిలి, పెన్ పవర్, మే 9**

స్థానిక ఉడుముల ప్రైవేటు వైద్యశాలలో శుక్రవారం నాడు అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది పదహారేళ్ళ యువతి కడుపునొప్పితో బాధపడుతూ ఉడుముల ఆసుపత్రికి వచ్చింది యువతిని పరీక్షలు జరిపిన ఆసుపత్రి మహిళా వైద్య నిపుణురాలు ఎస్.వి గీతికా రెడ్డి యువతి కడుపులో గర్భసంచి వద్ద భారీ నీటి గడ్డ ఉన్నట్లు గుర్తించారు అందువల్లనే యువతి తీవ్రమైన పొట్ట నొప్పి, వాంతులు తదితర సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు శుక్రవారం నాడు డాక్టర్ గీతికా రెడ్డి యువతికి శస్త్ర చికిత్స ద్వారా ఆమె కడుపులో ఉన్న 2.8 సైజులో ఉన్న నీటి గడ్డను తొలగించారు ఈ సందర్భంగా డాక్టర్ గీతిక రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులో ఇటువంటి సమస్య రావడం అరుదుగా చెప్పారు సంపూర్ణ శస్త్ర చికిత్స విధానం ద్వారా యువతి కడుపులో ఉన్న భారీగడ్డను తొలగించడం జరిగిందని చెప్పారు ప్రస్తుతం రోగి కోలుకుంటుందని, ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్య బృందం పర్యవేక్షిస్తున్నట్లు డాక్టర్ గీతిక రెడ్డి చెప్పారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తమ వైద్యశాల ముందు ఉంటుందని డాక్టర్ గీతిక రెడ్డి తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మండలంలో పోలీసుల తనికీలు**

**సిఐ భీమా నాయక్**





**పామూరు, పెన్ పవర్, మే9**

భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాలతో కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచనల మేరకు పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ 565,167బి పై వెళ్లే వాహనలను తనికీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ భీమా నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పట్టణంలోని వివిధ హోటల్ లు, రెస్టారెంట్లు, లాడ్జి లను మరియు పట్టణం లోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు ఆయన అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు రవాణా చేయడం,అక్రమ మద్యం కలిగి ఉండడం లాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా ప్రతి ఒక్కరూ భారత సైనికులకు అండగా నిలవాలని, దేశ రక్షణ మన బాధ్యతగా భావించాలని సిఐ భీమా నాయక్ సూచించారు.

# ఎమ్మెల్యే ఇంటూరిను కలిసిన బెజవాడ కృష్ణయ్య





**కందుకూరు పెన్ పవర్, మే 9:**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల కందుకూరు సీనియర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన బెజవాడ కృష్ణయ్య ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించేందుకు సహకరించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పండిట్ సంపత్ కుమార్, భాస్కర రావు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం





**కందుకూరు పెన్ పవర్, మే 9**

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని హెచ్ఎం బ్రహ్మయ్య అన్నారు. పందలపాడు గ్రామ సచివాలయం పరిధిలోని రెండవ అంగన్వాడీ కేంద్రం నందు కిషోరి వికాసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బాల్య వివాహలు వాటి వలన జరిగే ఇబ్బందుల గురించి అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు గుండ్ల గిరిజ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. బాల్య వివాహం యువ తల్లులకు, ముఖ్యంగా గర్భధారణ ప్రారంభంలో వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. బాల్య వివాహం వలన కలిగే సమస్యల గురించి వివరించారు. బాల్య వివాహాలను పరిష్కరించడానికి విద్య, ఆర్థిక సాధికారత సామాజిక మరియు సాంస్కృతిక మార్పులతో కూడిన సమగ్ర విధానం అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జవాన్ ప్రాణాలుకోల్పోవడం చాలాబాధాకరం

**గిద్దలూరు పెన్ పవర్ మే 9**

పాకిస్తాన్ కాల్పుల్లో శ్రీ సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే జవాన్ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు ఆయన దేశం కోసం చూపించిన తెగువ ప్రజలు ఎప్పుడు మర్చిపోరని వీర సైనికుడు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని అశోకరెడ్డి తెలిపారు.



# కందుకూరులో వరుస దొంగతనాలు

## పోలీసులకు తలనొప్పిగా మారిన దొంగలు -తాళాలు వేసిన ఇల్లే టార్గెట్







**కందుకూరు పెన్ పవర్, మే 9**

కందుకూరు పట్టణంలో వరుస దొంగతనాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇటీవల వాసవి నగర్ లో జరిగిన వరస దొంగతనాలు మరవక ముందే గురువారం రాత్రి పట్టణంలో రెండు చోట్ల దొంగతనాలు జరిగాయి. పట్టణంలోని గ్రంథాలయం ఎదురు బజారులో పసుపులేటి రాజేశ్వరి నివాసములో తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న పది సవర్ల బంగారం, పదివేల రూపాయల నగదును అపహరించారు. అలాగే సింహాద్రి నగర్ లో కాటా వెంకటేశ్వర్లు నివాసములో తలుపులు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. తాళాలు వేసిన ఇల్లు టార్గెట్ గా దొంగతనాలు జరుగుతున్నాయి. శుక్రవారం క్లూస్ టీం ఎస్సై బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఆధారాలు సేకరించారు. వీరి వెంట రూరల్ ఎస్సై మహేంద్ర నాయక్ ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల



**కందుకూరు పెన్ పవర్, మే 9**

అన్నదాత సుఖీభవ పథకానికి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు విడుదలైనట్లు ఏడిఏ అనసూయ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 14,000 కేంద్ర ప్రభుత్వం తరపున 6000 చొప్పున మొత్తం 20 వేల రూపాయలు సాగు ఖర్చుల కొరకు జమ చేయడం జరుగుతుంది అని తెలిపారు. రైతు సేవ కేంద్రాలలో దీనికి సంబంధించిన డేటా వెరిఫికేషన్ ఈనెల 20వ తేదీ వరకు ఆన్లైన్లో అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రైతు సేవ కేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ఒక సంస్థకు సంబంధించిన భూములు భూములు కానీ అయినట్లయితే రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు అనగా జిల్లా పరిషత్ చైర్మన్ లు మేయర్లు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు మొదలైనవారు ఉద్యోగస్తులు, రిటైర్ అయిన ఉద్యోగస్తులు పదివేల పైన పెన్షన్ తీసుకునేవారు (నాలుగవ తరగతి ఉద్యోగస్తులు) తప్ప, ఆదాయ పన్ను చెల్లించువారు, పట్టా రిజిస్టర్ చేసుకుని ప్రాక్టీస్ చేస్తున్న వైద్యులు, ఇంజనీర్లు న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్స్ ఆర్కిటెక్స్ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ హౌస్ సైట్స్ గా కన్వర్ట్ అయినా రైతుల భూములు ఒకవేళ రెవెన్యూ రికార్డులో అప్డేట్ అయినా కాకపోయినా ఈ అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులు అవుతారు అని తెలిపారు. వ్యవసాయ ఉద్యాన సెరికల్చర్ లో సాగు భూమి ఉన్న ప్రతి రైతు ఈ పథకానికి అర్హులవుతారు. ఈ డేటా వెరిఫికేషన్ గ్రామస్థాయిలో వ్యవసాయ రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుంది ఈ డేటా వెరిఫికేషన్ తరువాత పోర్టల్ లో డేటా రీ వాల్యు డేట్ అవుతుంది ఫైనల్ లిస్టు మరలా గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సహాయకులకు వస్తుంది వారు ఫేషియల్ ఈ కేవైసీ ద్వారా ఆయా రైతులను మరలా నమోదు చేసినట్లయితే వారు చివరకు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులవుతారు అని తెలిపారు. కావున ప్రతి రైతు తమ ఆధార్ మరియు భూమి వివరాలతో మీ మండల పరిధిలోని రైతు సేవా కేంద్ర సహాయకులను కలిసి వివరములను పరిశీలించుకోవాలి అని తెలియజేసారు.

# టీఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు విర్కో ఫౌండేషన్ వితరణ

## కళాశాలకు ఇదివరకే దాదాపు రూ.10 విలువగల కంప్యూటర్లు అందజేత



**కందుకూరు పెన్ పవర్, మే 9**

వెనకబడిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్న విర్కో ఫౌండేషన్ చైర్మన్ శ్రీ నారాయణరెడ్డి, టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరుకు గతంలో డొనేట్ చేసిన దాదాపు రూ.10 లక్షల విలువైన 15 ఆధునిక డెస్క్ టాప్ కంప్యూటర్లు మెరుగ్గా పనిచేయుటకు దోహదపడే విధంగా దాదాపు రూ. 90000 విలువ చేసే యుపిఎస్ ఎక్సైడ్ బ్యాటరీలను అందజేశారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కొరకు వీటిని వాడాలని వారు సూచించారు. విర్కో ఫౌండేషన్ అందిస్తున్న మరొక అద్భుతమైన కార్యక్రమం స్కాలర్షిప్ ప్రోగ్రాం. కాలేజీ విద్యార్థులకు, పదవ తరగతిలో మంచి గ్రేడ్ లో పాస్ అయిన పిల్లలకు స్కాలర్షిప్స్ అందిస్తూ వారిని ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కూడా యుపిఎస్ బ్యాటరీలను, ఫౌండేషన్ అందించడం చాలా సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థినీ విద్యార్థుల యొక్క నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ సహాయం చేసినట్లు ఆ ఫౌండేషన్ తెలియ జేసింది. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సౌకర్యాలను కళాశాల విద్యార్థినీ విద్యార్థుల యొక్క నైపుణ్యాల మెరుగుదలకు మరింత సమర్థవంతంగా వినియోగించుకుంటామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలి

**- అధికారులకు కలెక్టర్ ఆదేశం**





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 09**

పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల కోసం దరఖాస్తు చేసిన వెంటనే ఎస్ఎల్ఏ సమయం వరకు వేచి చూడకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా అధ్యక్షత వహించిన డిఐఈపిసి సమావేశంలో జిల్లాలో పరిశ్రమలకు చెందిన వివిధ రాయితీలకు 154 క్లెయిమ్ కు గాను 5 కోట్ల రూపాయలను కలెక్టర్ మంజూరు చేశారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసిన వివిధ శాఖలకు చెందిన 112 అనుమతులలో 102 అనుమతులను అప్రూవల్ చేశారు. మిగిలిన 10 అనుమతులు కుడా ఎస్ఎల్ఏ లో ఉన్నాయని అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తున్న నైపుణ్య కేంద్రాలను రివ్యూ చేశారు. పియంఈజిపి పథకం అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పియంఈజిపి పథకంలో లబ్ధిదారులు ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పుతున్నారో వాటి మీద రివ్యూ చేశారు. పియంఈజిపి పథకం లో బ్యాంక్ వాళ్ళు రిజక్ట్ చేసిన అప్లికేషన్స్ ను పరిశీలించవలసినదిగా ఎల్డిఎంని ఆదేశించారు. బ్యాంక్ వాళ్ళు రిజెక్ట్ చేసిన అప్లికేషన్స్ ను మరొకసారి పరిశీలించి, వారం లోగా నివేదికను ఇవ్వాలని జిల్లా పరిశ్రమల అధికారిని కలెక్టర్ ఆదేశించిచారు.

# భారతీయ భద్రతా బలగాలకు అభినందనలు తెలిపిన బీజేపీ నాయకులు

**గిద్దలూరు పెన్ పవర్ మే 9**

గత నెల 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాం లో హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులలో మరణించిన మన భరతమాత ముద్దుబిడ్డలు పై జరిగిన ఉగ్రదాడి ప్రతీకారంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం , మన దేశ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సారథ్యంలో పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై వీరోచిత దాడులు చేసి వందమంది ఉగ్రవాదులు మట్టు పెట్టడం జరిగింది. ఇందుకుగాను మన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ బలగాలకు మన దేశ రక్షణ వ్యవస్థకు మద్దతుగా జిల్లాలోని అన్ని మండలాల్లో దేవాలయాల్లో మన ఆర్మీకి , రక్షణ వ్యవస్థకి పూజలు నిర్వహించారు ..ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ రా చర్ల కాసులు,పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,సీనియర్ నాయకులు కె చంద్ర మోహన్,పట్టణ ఉపాధ్యక్షులు గుడుగుంట్ల శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు కె తిరుపాల్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొనడం జరిగింది.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సీతారాంపురంలో ప్రత్యేక గ్రీవెన్స్ ఆర్డీవో బి.పావని

**సీతారాంపురం పెన్ పవర్-మే 9**

సమస్యల పరిష్కారానికే ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించినట్లు ఆత్మకూరు ఆర్డీవో పావని అన్నారు. ఆమె శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల ప్రత్యేక ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 48 అర్జీలను స్వీకరించారు. వాటిలో పరిష్కరించదగ్గ వాటికి మాత్రం నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపుతామన్నారు. పలు గ్రామాల ప్రజలు రెవిన్యూ సేవలు సక్రమంగా అందడం లేదని ఫిర్యాదు చేయగా మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆరు లైన్ల భారతమాల జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా బ్లాస్టింగ్ అనుమతులకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు



తహసిల్దార్ పీవీ కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు। తిరుపతి। చిత్తూరు

# నేడే డయల్ యువర్ ఆర్టీసీ డియం



**కావలి పెన్ పవర్- మే 9**

శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీయస్ ఆర్టీసీ , కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు . ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు , సూచనలు 9959225643 నంబర్ కు ఫోన్ చేసి తెలపాలని , వీలైన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు . గత డయల్ యువర్ డియం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు అన్నింటిని పరిష్కరించమని ఆయన వివరించారు . కావున తమ డిపో పరిధిలోని కావలి , జలదంకి , కలిగిరి , బోగోలు, కొండాపురం , దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

# గర్భవతులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలి




**కావలి పెన్ పవర్- మె 9**

డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి;సురక్షిత;మాతృత్వ పథకము క్రీంద గర్భవతులకు, బాలింతలకు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.హెచ్.సి.డాక్టర్ యం.మహేష్ మాట్లాడుతూ తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షిణే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకము ఉద్దేశ్యం అని, గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా డాక్టర్స్ వద్ద వైద్యపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. రక్తహీనత లేకుండా చూచుకోవాలని, గర్భవతులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు కాల్సియం ఐరన్ పొలిక్ సిరప్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, కమ్యునిటి ఆర్గనైజర్ ప్రసాద్ ఎ.యన్.యం లు, ఆషావర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# రేపు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రాక

**సీతారాంపురం పెన్ పవర్ -మే 9**

శనివారం ఉదయం తొమ్మిది గంటలకు సీతారాంపురం మండలంలో బసినేనిపల్లినుండి గౌరవనీయులు ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారి బైక్ ర్యాలీ మరియు కార్లతో సీతారాంపురం వరకు గొప్ప ర్యాలీ నిర్వహించబడును కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు మరియు జనసేన కార్యకర్తలు, నాయకులు బిజెపి కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది. ప్రజలు ఏ సమస్యలు ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.




# ఉదయగిరిలో వైసీపీకి ఎదురు దెబ్బ

**ఉదయగిరి మండల ఉపాధ్యక్షులు గుండుపల్లి మాలకొండయ్య, ఆయన అనుచర వర్గం టిడిపి లో చేరిక.**

**తెలుగుదేశం కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే.**

**ఉదయగిరి పెన్ పవర్ - మే 9**

ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపికి ఎదురుగాలి వీస్తుంది. వైసీపీకి కంచుకోటగా ఉన్న ఉదయగిరిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో కంచుకోట బద్దలవుతుంది. గత 40 సంవత్సరాలుగా ఒకే కుటుంబం చేతిలో ఉన్న ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అడుగుపెట్టి వైసిపి కోటను బద్దలు కొట్టారు. సుమారు తొమ్మిది వేల ఓట్ల మెజార్టీతో ప్రతిపక్షానికి ముచ్చమటలు పట్టించారు. ఎన్నికలు జరిగి దాదాపు పది నెలల సమయం దాటింది. మొదటినుంచి ఆయనది ఒకే బాణం ఒకటే మాట, ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు, ఆయన నాయకత్వంలో పనిచేసేందుకు, వైసిపి నుండి ఎంతోమంది నాయకులు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. స్థానిక నాయకత్వం తో సంప్రదింపులు జరిపిన తర్వాతనే, వారి మద్దతుతోనే టిడిపిలోకి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేర్చుకుంటున్నారు. అందులో భాగంగా గత వారంలో వరికుంటపాడు మండలం కొండారెడ్డిపల్లి నుండి భారీగా వైసీపీ నుండి టిడిపిలో చేరారు. శుక్రవారం వింజమూరు లోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామానికి చెందిన, ఉదయగిరి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు గుండుపల్లి మాలకొండయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాముల రమణయ్య, కొండా మధుసూదన్ రావు, మరియు వారి అనుచర వర్గం, ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు, మరియు మండల నాయకత్వం గ్రామ నాయకత్వం సారథ్యంలో ఎమ్మెల్యే సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో వైసిపికి ఎదురు దెబ్బ తగిలింది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి మండల ఉపాధ్యక్షులు గుంటుపల్లి మాలకొండయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాముల రమణయ్య, కొండ మధుసూదన రావు, పాముల శ్రీనివాసులు, పాముల రాజా, ఉంటా చెంచయ్య, అన్నా బత్తిన మాధవ, షేక్ ఖాదర్ బాషా, షేక్ ఖాజాబీ, ఎస్ కె సత్తార్,ఎస్ కే సద్దాం, బుడం గుంట్ల వెంకటేశ్వర్లు, మాదాల కొండయ్య, సర్పంచ్ గొల్లపల్లి కల్పన , గొల్లపల్లి రమేష్, రాపల్లి శ్రీను, రెడ్ల దీన్నే గురు ప్రసాద్, ఎస్ కే జానీ, గోగు కాశయ్య, ఎస్ కే జిలాని, ఎస్ కే రజ్జు , ఎస్ కే రహిమాన్, రాజుపాలెం ప్రసాద్, వేదిబాటు నాగభూషణం, గొల్లపల్లి జేమ్స్, బిల్లుపాటి సుబ్బయ్య, శనిగల గోపికృష్ణ, అన్నా బత్తిన మాధవ , తదితరులకు తెలుగుదేశం కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు గుండుపల్లి మాలకొండయ్య మాట్లాడుతూ నిత్య కృషివలుడు ఎమ్మెల్యే అని కొనియాడారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడునై తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. మొదటి నుండి టిడిపి అంటే వీరాభిమానం అన్నారు. ఎన్టీఆర్ విగ్రహాలను దాతృత్వం చేశానని తెలిపారు. ఇంకా కూడా విగ్రహాలను అందజేస్తామన్నారు. పార్టీ విధివిధానాలతో పార్టీని బలోపేతం చేయడమే కాకుండా, గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అదేవిధంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు పాముల





రమణయ్య మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, ప్రజలతో మమేకం అవడం నాకున్న అలవాటు అని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతినిత్యం కృషి చేస్తానని తెలిపారు. అందులో భాగంగా ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే సభ ముఖంగా క్షమాపణ తెలుపుతున్నాను అన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో పనిచేయాలన్న సంకల్పంతో పార్టీ మారానని, సీనియర్ నాయకులు,గ్రామ నాయకులు, సహకారం అందించాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం ,గ్రామ అభివృద్ధి కి పాటుపడటం నా ఏకైక లక్ష్యం అజెండా అని తెలిపారు. ఏ పార్టీలో ఉన్న నిబద్ధతతో పని చేయడం నా ఆశయం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో వ్యక్తిగత అజెండాలు ఉండవని పార్టీ అజెండాను ముందుకు తీసుకుపోవడమే మనందరి కర్తవ్యం అని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలను నిర్వీరం చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని మరిచి రాజారెడ్డి రాజ్యాంగం నడిపారని అందుచేతనే అనేకమంది జైలు పాలు అయ్యారన్నారు. వ్యవసాయం రంగం గత ప్రభుత్వంలో కుంటుపడిందన్నారు. విద్యుత్ మరియు ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ శాఖలు పేరుకే గాని అప్పటి ప్రభుత్వంలో పనులు జరగలేదన్నారు. వాటన్నిటిని గాడి లో పెడుతూ ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి మనమందరం అండగా ఉండాలన్నారు. ఎనిమిది మండలాలతో కలిపిన నియోజకవర్గంలో రెండున్నర మండలాలకు మాత్రమే సోమశిల జలాలు అందుతాయని మిగిలిన మండలాల రైతులు బోరు బావుల మీదే ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తున్నారన్నారు. వారి విద్యుత్ కష్టాలు అనేకం ఉన్నాయని తెలిపారు. వాటన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఈరోజు ఉదయగిరి మండలం మరియు గ్రామ నాయకత్వంలో టిడిపిలో చేరిన వైసిపి నాయకులు అందరికీ శుభాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్కే రియాజ్, బొజ్జ నరసింహులు, గడ్డం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షులు మతకాల శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షులు బత్తిన నరసింహారావు, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య ,ఐ టి డి పి నియోజకవర్గ అధ్యక్షులు ఉమా సాయిరాం, ఆడుసుమల్లి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు మట్ల శాంతి, ఇతర మండల మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ మార్గదర్శకాలు విడుదల.

**వివరాలు వెల్లడిస్తున్న మండల వ్యవసాయ అధికారి ఏ.లలిత.**




**కావలి పెన్ పవర్ - మే 9**

2025 : 26 సంవత్సరానికి గాను ప్రభుత్వం వారు అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల చేసినట్లు కావలి మండల వ్యవసాయ అధికారి ఏ. లలిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 14,000 కేంద్ర ప్రభుత్వం 6,000 చొప్పున మొత్తం 20,000 రూపాయలు సాగు ఖర్చుల కొరకు జమ చేయడం జరుగుతుంది అన్నారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో దీనికి సంబంధించిన డేటా వెరిఫికేషన్ ఈనెల 20 వ తేదీ వరకు ఆన్లైన్లో అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రైతు సేవ కేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. అన్నదాత సుఖీభవ స్కీము నందు ఒక సంస్థకు సంబంధించిన భూములు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు (జిల్లా పరిషత్ చైర్మన్ ,మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీస్ మొదలైన వారు) ఉద్యోగస్తులు ,రిటైర్ అయిన ఉద్యోగస్తులు, ( పదివేలపైన పెన్షన్ తీసుకునేవారు)(4 వ తరగతి ఉద్యోగస్తులు తప్పు) ఆదాయపన్ను చెల్లించువారు, రిజిస్టర్ చేసుకుని ప్రాక్టీస్ చేస్తున్న వారు( వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్స్, ఆర్కిటెక్స్), నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ ( హౌస్ సైట్స్) గా కన్వర్ట్ అయిన రైతుల భూములు (ఒకవేళ రెవెన్యూ రికార్డులో అప్డేట్ అయినా కాకపోయినా) ఈ అన్నదాత సుఖీభవ స్కీమ్ కు అనరులు అని తెలిపారు. వ్యవసాయ,ఉద్యాన, సెరికల్చర్ లో సాగు భూమి వున్న ప్రతి రైతు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు అన్నారు. అగ్రో ఫారెస్ట్రీ (సరుగుడు, జమాయిల్,ఎర్ర చందనం పెంపకం) ఉన్న పొలాలు అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులు అవుతారు అన్నారు. ఈ డేటా వెరిఫికేషన్ అనేది గ్రామస్థాయిలో వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుంది అని ఈ డేటా వెరిఫికేషన్ తర్వాత %ష్ట్రఊస్త్రఐ% పోర్టల్ లో డేటా రీ వాల్యు డేట్ అవుతుంది. ఫైనల్ లిస్ట్ మరల గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సహాయకులకు వస్తుంది అని వారు ఫేషియల్ ఈ -కేవైసీ ద్వారా ఆయా రైతులను మరలా నమోదు చేసినట్లయితే వారు చివరకు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులవుతారు అన్నారు. కావున ప్రతి రైతు తమ తమ ఆధార్ మరియు భూమి వివరాలతో మీ పరిధిలోని రైతు సేవ కేంద్రం సహాయకులను కలిసి వివరాలను పరిశీలించుకోవాలని తెలియజేశారు.

# కనులు విందుగా హనుమంత సేవ

**సీతారామపురం పడమటి వీధి హనుమంత సేవ**





**సీతారామపురం, పెన్ పవర్-మే 9**

మండలంలోని పంద్రంగి గ్రామ సమీపాన వెలసిన పాండురంగ విఠలేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సీతారామపురం పడమటి వీధికి చెందిన వారు హనుమంత సేవను వైభవంగా నిర్వహించారు. తొలుత ఉదయం పాండురంగ విఠలేశ్వర స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం హను మంత సేవను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టి, సంఘవిద్రోహ శక్తులను గుర్తించే లక్ష్యంతో జిల్లాలో విస్తృత తనిఖీలు

**జిల్లా సరిహద్దులతో పాటు జిల్లాలోని పలు ముఖ్యమైన ప్రదేశాలు, లాడ్జి, హోటల్స్, రిసార్ట్స్ లలో తనిఖీలు చేపట్టాం**

***39 ప్రదేశాలు, 13 రైల్వే స్టేషన్ లలో, 71 లాడ్జ్/హోటల్/రిసార్ట్స్‌లలో తనిఖీలు చెయ్యడం జరిగింది***





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 9:**

2840 వాహనాలను తనిఖీ చేసి సరైన ధ్రువపత్రాలు లేని 17 వాహనాలు సీజ్, 150 వాహనాలకు జరిమానా చట్ట వ్యతిరేక, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం జిల్లా ఎస్పీ తుషార్ డూడి చట్ట వ్యతిరేక, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇచ్చిన మార్గనిర్దేశాలను అనుసరించి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం గురువారం రాత్రి 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో సరిహద్దు ప్రాంతాలతో పాటు ముఖ్యమైన ప్రదేశాలలో వాహన తనిఖీలు నిర్వహించారు. రైల్వే స్టేషన్ లు, బస్టాండు లలో అనుమానితులను విచారించి వారి సామాగ్రిని తనిఖీ చేసినారు. హోటల్లు, లాడ్జి లు, రిసార్ట్స్ లలో బస చేసిన వారి వివరాలను సేకరించి అనుమానాస్పదంగా వున్న వారి గదులను తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా గత రాత్రి 9 నుండి 11 గంటల మధ్య సమయంలో జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టి, సంఘవిద్రోహశక్తులను గుర్తించే లక్ష్యంతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 39 ప్రదేశాలలో 2840 వాహనాలను పోలీసులు తనిఖీ చేశారన్నారు. వీటిలో సరైన ధ్రువపత్రాలు లేని 17 వాహనాలు సీజ్ చెయ్యడం జరిగిందన్నారు. మరో 150 వాహనాలకు జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 13 రైల్వే స్టేషన్ లలో తనిఖీ చేసి అనుమానితులను విచారించడం జరిగిందన్నారు. 71 లాడ్జ్/హోటల్/రిసార్ట్స్ లలో తనిఖీలు చేసి వాటిలో బస చేసిన వారి వివరాలను సేకరించడం జరిగిందన్నారు. తాత్కాలికంగా బస చెయ్యడానికి వచ్చే వివరాలు, గుర్తింపు కార్డు నకలు సేకరించి రికార్డులో క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలసిన బాధ్యత లాడ్జ్/హోటల్/రిసార్ట్స్ ల నిర్వాహకుల పై ఉంటుందన్నారు. ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి సమాచారం అందించే విధంగా నిర్వాహకులకు తగిన సూచలు ఇవ్వడం జరిగిందన్నారు. వాహన దారులు ప్రతి ఒక్కరు తమ వాహనానికి సంబందించిన సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. లేని యడల అనుమానిత వాహనంగా పరిగణించి సీజ్ చెయ్యడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు నిర్వహించే తనిఖీ లకు ప్రజలు సహకరించాలని తెలిపారు. జిల్లాలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గాని, సంఘ విద్రోహ చర్యలకు గాని పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గ్యాస్ రీఫిల్లింగ్ కిల్లింగ్

**జనవాసాలు, రద్దీ ప్రదేశాల్లో యదేచ్ఛగా గ్యాస్ రీఫిల్లింగ్**

**పట్టణంలో అక్రమంగా కొనసాగుతున్న రీ ఫిల్లింగ్ దందా**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 09:**

చుట్టూ జనవాసాలు,చుట్టు పెద్ద పెద్ద దుకాణాలు,ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రదేశాలు,ఇటువంటి ప్రదేశాల్లో డబ్బుల కోసం నిబంధనలను తుంగలో తొక్కి ప్రమాదకరమైన వ్యవహారాలకు తెరతీస్తున్నారు కొంతమంది ప్రబుద్దులు, చిన్న పాటి ప్రమాదం జరిగినా నష్టం తీవ్ర స్థాయి ఉంటుందని తెలిసినా పట్టించకోకుండా వ్యవహరించటం వారి నిర్లక్ష్యానికి పరాకాష్టగా చెప్పవచ్చు. గ్యాస్ వినియోగంలో కూడా ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండడం కూడా ఎంతో ముఖ్యం. కానీ కొందరు మాత్రం గ్యాస్ విషయంలో ఏ మాత్రం భయం లేకుండా ప్రవర్తిస్తున్నారు, అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ దందా చేస్తూ కావల్సినోడికి కావాల్సినంత సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతి లేకుండా ఇలా అక్రమంగా రీఫిల్లింగ్ చేయడం చట్టరీత్యా నేరమన్న విషయాన్ని కూడా తేలిగ్గా తీసుకుంటున్నారు.



**జనవాసాలు, రద్దీ ప్రదేశాల్లో యదేచ్ఛగా గ్యాస్ రీఫిల్లింగ్**

చిలకలూరిపేట పట్టణంలోని గ్యాస్ ఫిల్లింగ్ అత్యంత ప్రమాదకరమైన వ్యవహారంగా మారింది. గత కొన్ని సంవత్సరాల కిందట తహశీల్దార్ వెనుక ఒకటి రెండు దుకాణాల్లో గ్యాస్ ఫిల్లింగ్ రహస్యం నిర్వహించేవారు. అధికారులను మేనేజ్ చేసుకొని తమ వ్యవహారాన్ని కొనసాగించేవారు. అయితే పట్టణం విస్తరించం, వివిధ అవసరాల రిత్యా ఈ ప్రాంతాలకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఉపాధి కోసం వచ్చి స్థిర నివాసాలు ఏర్పచుకోవడంతో వారి అవసరాల రిత్యా అనధికారికంగా గ్యాస్ ఫిల్లింగ్ చేసే దుకాణాలు పెరిగి పోయాయి. గ్యాస్ స్టౌవులు,లైట్లు చిన్న సిలిండర్‌లకు మరమ్మతులు చేస్తున్నామని చెప్పి దర్జాగా దుకాణాల్లోనే గ్యాస్ రీ ఫిల్లింగ్ చేస్తున్నారు. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగితే వెంటనే ఆర్పేందుకు కావాల్సిన స్ప్రేలు, సౌకర్యాలు అందుబాటులో కూడా ఉండవు. ఇటువంటి దుకాణాలన్ని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉండటం వల్ల ప్రమాదం జరిగినప్పుడు పక్కనున్న ఇతర వ్యాపారా సముదాయాలకు మంటలు వ్యాపించి భారీ ఆస్తి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. మరోవైపు ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే గ్యాస్ సిలెండర్లను కొనుగోలు చేసి కేజీకి ఇంత అని వసూలు గ్యాస్‌ను రీఫిల్లింగ్ చేయటం జరుగుతుంది. ఇందువల్ల ప్రభుత్వ లక్ష్యం కూడా దెబ్బతింటుంది. సంబంధిత అధికారులు ఇటువంటి గ్యాస్ రీ ఫిల్లింగ్ చేసే అక్రమాక్కులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# డీమార్ట్ లో వియోగదారులకు అవగాహన కల్పిస్తున్న తూనికలు కొలతల శాఖ అధికారులు

**తూనికలు కొలతల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారులకు, వర్తకులకు అవగాహన సదస్సు**

**పెన్ పవర్ బ్యూరో నరసరావుపేట,మే 09**

తూనికలు కొలతలు శాఖ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు డీమార్ట్‌లో వినియోగదారులకు మరియు వర్తకులకు లీగల్ మెట్రోలజీ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ పల్నాడు జిల్లా ఇన్స్పెక్టర్ డి.శివశంకర్ మాట్లాడుతూ వినియోగదారులు నిత్యవసర సరుకులు కొనుగోలు చేసినప్పుడు వారికి ఖచ్చితమైన తూకం ప్రకారం విక్రయించాలని, అందుకు వాడే కాటాలను ప్రతి సంవత్సరం లీగల్ మెట్రాలజీ వారి స్టాంపింగ్ కు పంపించి తప్పనిసరిగా రసీదు పొందాలని తెలిపారు. పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ డీమార్ట్ సిబ్బంది వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారిపై దురుసుగా ప్రవర్తించ రాదని తెలిపారు. అలాగే వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన తూకం అడిగే హక్కు వినియోగదారునికి ఉందని, తూకాలలో తక్కువ గనక ఉంటే నేషనల్ కన్స్యూమర్స్ హెల్ప్ లైన్ నంబర్ 1915 కి లేదా సంబంధిత అధికారులకు లేదా వినియోగదాల సంఘ ప్రతినిధులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలాగే ప్యాక్ చేసిన వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు వాటి పై ప్యాకెడ్ కమెడిటీస్ రూల్స్ ప్రకారం ముద్రలు సక్రమంగా వున్నది లేనిది, తయారీ తేదీ, గడువు ముగియు తేదీ, తయారీదారుని పూర్తి చిరునామా, కస్టమర్ కేర్ నంబర్, ఎం.ఆర్.పి. మొదలగునవి సక్రమంగా ముంద్రించినది లేనిది తనిఖీ చేసి కొనుగోలు చేయాలన్నారు. బస్తాలు కొనుగోలు చేయనప్పుడు బస్తాపై ముద్రించి వున్న బరువుతో సరిపోతుందో లేదో తనిఖీ చేయాలన్నారు. తూనికలలో తేడా వున్న 1915 కి గాని, సంబంధిత అధికారులకు గాని తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యనిర్వహణా కార్యదర్శి కే.కిరణ్ కుమార్, డీమార్ట్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్‌గా మధార్ సాహెబ్...

**మైనారిటీల సంక్షేమమే టీడీపీకి శిరోధార్యం....**

**ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న – ఎమ్మెల్యే జూలకంటి**





**పెన్ పవర్ బ్యూరో మాచర్ల**

మాచర్ల మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మధార్ సాహెబ్ ను కౌన్సిల్ సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇప్పటి వరకు ఉన్న ఇంచార్జ్ చైర్మన్ రాజీనామాతో ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో వైస్ చైర్మన్ గా ఉన్న మధార్ సాహెబ్ ను ఇంచార్జ్ చైర్మన్ గా కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మధార్ సాహెబ్ ను నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నాయకులు, అధికారులు, స్నేహితులు,బంధువులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమమే తెలుగుదేశం పార్టీకి శిరోధార్యమని ఆయన అన్నారు. మాచర్ల మున్సిపాలిటికి ఘన చరిత్ర ఉందని గతంలో ఎన్నడూ లేని విధంగా ముగ్గురు ముస్లీంలను, ముగ్గురు వైశ్యులను మున్సిపల్ చైర్మన్లుగా ఎన్నుకున్న ఘనత తెలుగుదేశానికే దక్కుతోందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో ముస్లీంల హక్కు కోసం, వారి ఉన్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం ఆలోచిస్తూ ఉంటారని, గతంలో రద్దు చేసిన అనేక సంక్షేమ పథకాలను తిరిగి ఎన్డీఏ ప్రభుత్వంలో పునరుద్ధరించడం జరిగిందని గుర్తు చేశారు. 2024 ఎన్నికల హామీలో భాగంగా మధార్ ను చైర్మన్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆ క్రమంలోనే ఇచ్చిన మాట కట్టుబడి నేడు చైర్మన్ గా మధార్ కు అవకాశం కల్పించడం జరిగిందని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో మాచర్ల మున్సిపాలిటీ రూ.12 కోట్ల అప్పుల్లో ఉందన్నారు. గడిచిన పదినెలలో దాదాపు 9 కోట్ల మేరకు అప్పులు తీర్చి,రికార్డును బ్రేక్ చేసేలా పాలనను గాడిలో పెట్టారని మున్సిపల్ బాడీని, అధికారులను ఆయన అభినందించారు. ఇంకా రావాల్సిన బకాయిలను తక్షణమే వసూలు చేసి,మిగిలిన అప్పులు కూడా తీర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలానే మున్సిపాలిటీ పరిధిలో ఆదాయ వనరులు పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. పట్టణ పరిధిలో దాదాపు రూ. 3 కోట్లతో పట్టణ రోడ్లను ఆధునీకరిస్తున్నామని.. ఇంకా మిగిలిన రోడ్లకు రూ. 11 కోట్ల నిధులు అవసరమని తెలిపారు. నగరాన్ని ఆధునీకరించేందుకు అవసరమైన క్లినింగ్ యంత్రాలను కూడా కొనుగోలు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, అధికారులు, చైర్మన్ మధార్ సాహెబ్ కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి


**అవకతవకలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుంది: మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని**

**పారిశుధ్య నిర్వహణ కు అధిక శాతం నిధులు వెచ్చిస్తున్నాం**

**పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పనుల పై మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు అధ్యక్షతన సమీక్ష సమావేశం**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 09:**

చిలకలూరిపేట: మురుగు కాల్వల పారుదల, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు శుక్రవారం నాడు స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలోని మైలవరపు గుండయ్య కౌన్సిల్ సమావేశ మందిరంలో పురుషోత్తమ పట్టణం తో పాటుగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పనుల పై మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీహరి బాబు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ మనందరి ప్రియతమ నాయకులు మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆలోచనలకు అనుగుణంగా వారి ఆదేశాల మేరకు పట్టణ అభివృద్ధికి,పరిసరాల పరిశుభ్రత ,ఆహ్లాదకరమైన వాతావరణం స్వచ్ఛ చిలకలూరిపేట లక్ష్యంగా పట్టణ శివారు ప్రాంతాల్లో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందనీ అన్నారు. శాసనసభ్యుల వారి ఆదేశాలను బేఖాతర్ ఎవరు చేసిన ఉపేక్షించేది ఉండబోదని ఇప్పటికే పలుమార్లు చెప్పటం జరిగింది,తిరు మారని అధికారుల పై దృష్టి సారించవల్సిందిగా కమిషనర్ పీ శ్రీహరిబాబు ను కోరారు,పారిశుధ్య సమీక్ష సమావేశంలో శానిటేషన్ అధికారులు, సెక్రటరీలు, మేస్త్రులను ఉద్దేశించి ఈ విధమైన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పారిశుధ్య నిర్వహణ కోసం అత్యధికంగా నిధులు వెచ్చిస్తున్న అనుకున్న మేర లక్ష్య సాధనలో శానిటేషన్ అధికారులు వైఖరి కారణంగా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని,మున్సిపల్ కౌన్సిలర్లు,పుర ప్రముఖులు నుంచి మౌఖికంగా ఫిర్యాదులు వ్యక్తం చేస్తున్నారని ,పారిశుధ్య సిబ్బంది సరిగా పనిచేయడం లేదా..? ప్రతి వార్డు పరిధిలో ఉన్న శానిటేషన్ సెక్రటరీ లు మేస్త్రులు ఏమి చేస్తున్నారు ..? వీరి ద్వారానే కదా ఆయా వార్డుల్లో రోజు పారిశుధ్య పనుల నిర్వహణ జరుగుతుంది, అయినా కానీ ఎందుకు మెరుగు అవటం లేదని శానిటరీ ఇనస్పెక్టర్ ల పై అసహనం వ్యక్తం చేశారు.పారిశుధ్య కార్మికుల హాజరు చూస్తే ఫుల్లుగా ఉంటుంది





విధులు నిర్వహణ అంతంత్రా మాత్రం ఉంటే ఎలా అని మండిపడ్డారు, పారిశుధ్య పనుల నిర్వహణలో అవకతవకలకు పాల్పడిన అలక్ష్యంగా ఉన్న తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని, పారిశుధ్య నిర్వహణ క్షేత్ర స్థాయి నుండి శానిటేషన్ ఇనస్పెక్టర్ లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో ఇన్సెక్టర్ లు రమణ రావు,సునీత , సెక్రటరీలు తదితర సిబ్బంది.

# ఇక సీరియస్ యాక్షన్



**విజయవాడ, మే 9, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేడు తరచూ ఒకే మాట చెబుతున్నారు. తాను మారానని అంటున్నారు. అంటే గతంలో తాను చేసిన తప్పులేమిటో ఆయన అర్థం చేసుకునట్లే ఉంది. ఎందుకంటే మారానంటూ ఆయన ఏ నేతలతో సమావేశమైనా ఇదేరకమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నేతలకు దూరంగా ఉండటం, కార్యకర్తలతో టచ్ మీ నాట్ అంటూ వ్యవహరించడంతో పాటు ప్రజలకు కూడా దూరమై కేవలం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయానికే ఆయన అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పనిచేశారు. అప్పుడు ఎవరి మాట చెవికెక్కించుకోలేదు. అధికారులను చుట్టూపెట్టుకుని వారు ఆడినట్లే ఆడారు. దాని ఫలితంగానే దారుణమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చింది.దీంతో పాటు చుట్టూ కోటరీ కూడా జగన్ ఓటమికి కారణమయింది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు జగన్ దృష్టికి వారు తీసుకెళ్లలేదు. అంతేకాదు.. జగన్ ఏం చెప్పినా దానికి ఊ కొట్టడమే తప్పించి అలా కాదు.. ఇలా చేస్తే బాగుంటుందన్న సలహాలు, సూచనలు చేసిన వారు కూడా లేరు. అసలు జగన్ వింటారని అనుకోలేం కానీ కానీ కనీసం ఆ ప్రయత్నం చేసిన నేతలు కూడా లేరు. అధికారంలో ఉన్నప్పుడు ఆ వ్యవహారం నడిచింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత తాను ఏం తప్పులు చేశారో ఇప్పుడు అర్థమవుతుంది. తాను తీసుకున్న నిర్ణయాలతో ఎంత మంది బాధపడ్డారు.. తన విజయం కోసం పనిచేసిన వారే ఆర్థికంగా నష్టపోయారన్న విషయం జగన్ కు ఇప్పటి కాని తెలిసి రాలేదుదీంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను భారీ స్థాయిలో అమలు చేసినా ప్రజలు గెలిపించకపోవడానికి అనేక కారణాలున్నాయి. నలభై శాతం ఓట్లు వచ్చాయని, మూడు పార్టీలు కలవడంతోనే కూటమి గెలిచిందని నచ్చ చెప్పుకున్నప్పటికీ నాడు తాను చేసిన పనుల కారణంగానే పది శాతం ఓట్లు పూర్తిగా దూరమయ్యాయన్నది అర్థమయింది. ప్రధానంగా మధ్యతరగతి, కొన్ని సామాజికవర్గాల వారిని జగన్ కావాలని దూరం చేసుకున్నారు. ఇక అనేక చోట్ల వైసీపీ ఎమ్మెల్యేలు, కొందరు నేతలు భూ కబ్జాలకు పాల్పడుతున్నా పట్టించుకోలేదు. ఒకటి రెండు ఫిర్యాదులు వచ్చినా భూ కబ్జాలు చేసిన వారిని వెనకేసుకు వచ్చారు. దీంతో తమఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్న అభద్రత నెలకొంది.మరొక వైపు వాలంటీర్లు దారుణంగా పార్టీని దెబ్బతీశారు. తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ కూడా వాలంటీర్ల వల్లనే తాము ఓడిపోయామని చెప్పారంటే జగన్ కు అర్థం కాకుండా ఉంటుందా? వాలంటీర్లే అన్నీ పనులు చేస్తుంటే కార్యకర్తలతో ప్రజలకు పనిలేకుండా పోయింది. ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. దీంతో మరొకసారి తాను గెలుద్దామని అనుకుంటే.. వాలంటీర్లు కూడా ఎన్నికల్లో సహకరించకుండా ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. దీంతో ఓటర్లు చంద్రబాబు ఇచ్చిన హామీలకు అటు వెళ్లిపోయారు. ఇప్పుడు జగన్ మారారంటున్నారు. అధికారంలోకి వస్తే తాను కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. వారికి ప్రాధాన్యత ఇస్తానని అంటున్నారు. అదే సమయంలో తనను నమ్ముకున్న వారికి అన్యాయం చేయనని పదే పదే చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది భవిష్యత్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# ఉభయగోదావరి జిల్లాలే లక్ష్యంగా పావులు

**కాకినాడ, మే 9, పెన్ పవర్:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీనివచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు.ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరిజిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలోతప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2029 ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాలే కీలకమని భావిస్తున్నారు. అందుకే అక్కడ ప్లీనరీ నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు.గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతంపై దృష్టి పెట్టారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. 2029లో కూటమి తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని జగన్మోహన్ రెడ్డి తేల్చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసులకు భయపడితే రాజకీయం చేయలేమని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీని పూర్తిగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని పార్టీ నేతలకు ఆదేశించారు. 2027 నుంచి పాదయాత్ర 2.0 ప్రారంభిస్తానని కూడా ప్రకటించారు. పార్లమెంటరీ పరిశీలకులు జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకాల్లో ఆయా జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని కూడా సూచించారు.2019 ఎన్నికలకు ముందు ఉన్న వాతావరణం క్రియేట్ చేయాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఒకవైపు పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమై.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని చూస్తున్నారు. అదే సమయంలో ప్రజల్లో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను వైయస్సార్ కాంగ్రెస్ వైపు టర్న్ చేయాలని భావిస్తున్నారు. మరోవైపు చంద్రబాబు విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. క్యాడర్ కూడా నా దగ్గర నుంచి చంద్రబాబు తరహా రాజకీయాలు ఆశిస్తున్నారని చెప్పుకొచ్చారు. అయితే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రకటనపై భిన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# మద్యం స్కాం... అందరూ ఇరుక్కున్నట్టేనా



**గుంటూరు, మే 9, పెన్ పవర్:**
ఏపీ మద్యం కుంభకోణంలోకీలక పరిణామం. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తేల్చింది. రూ.3200 కోట్ల లిక్కర్ స్కాం జరిగినట్లు నిర్ధారించింది. కీలక అరెస్టులను సైతం పూర్తి చేసింది. త్వరలో ఎలక వ్యక్తిని అరెస్టు చేస్తారని ప్రచారం జరిగింది. ఇలాంటి సమయంలో ఓ ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. మనీలాండరింగ్ చట్టం కింద దర్యాప్తు చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్ట్ సిద్ధమవుతోంది. ఇప్పటివరకు జరిగిన విచారణలో తేలిన అంశాలు, ఆధారాలు తమకు ఇవ్వాలంటూ సిట్ ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కోరినట్లు తెలుస్తోంది.విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైన సంగతి తెలిసిందే. గత కొద్దిరోజులుగా మద్యం కుంభకోణానికి సంబంధించి సమగ్ర దర్యాప్తు ఈ బృందం చేస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డి అరెస్టు తర్వాత ఈ మొత్తం కుంభకోణం పై ఒక నిర్ధారణకు వచ్చింది ప్రత్యేక దర్యాప్తు బృందం. ఈ తరుణంలో ఈడి ఎంట్రీ ఇచ్చింది. మొత్తం వివరాలను తమకు ఇవ్వాలని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కోరినట్లు తెలుస్తోంది. సిట్ అధిపతిగా ఉన్న విజయవాడ కమిషనర్ కు లేఖ రాసినట్లు సమాచారం. దీంతో త్వరలో ఈ వివరాలను వీడితో కూడా పంచుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ సిద్ధమవుతోంది. సిట్ నుంచి వివరాలు రాగానే ఈడి ఈ కేసును మనీ లాండరింగ్ చట్టం కింద నమోదు చేసి దర్యాప్తు చేయనుంది.కూటమి( అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం కుంభకోణం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సిఐడి దర్యాప్తు చేసింది. ప్రాథమిక వివరాలను వెల్లడించింది. అయితే సిఐడి దర్యాప్తు ఒక్కటే చాలదని.. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కూడా అవసరమని భావించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొత్తం ప్రాథమిక అంశాలతో పాటు లోతైన విచారణ జరిగింది. ఈ నేపథ్యంలోనే ఈడి ఎంట్రీ ఇచ్చింది. నమోదు చేసిన ఎఫ్ఐఆర్ తో పాటు సీజ్ చేసిన బ్యాంక్ ఖాతాల వివరాలు కూడా కోరినట్లు తెలుస్తోంది.

ఇప్పటికే సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరుడు మహిళా దిలీప్ కూడా అరెస్టు అయ్యారు. వీరితోపాటు మాజీ సీఎం జగన్కు కార్యదర్శిగా పనిచేసిన ధనుంజయ రెడ్డి, ఓ ఎస్ బీ గా పని చేసిన కృష్ణమోహన్ రెడ్డి, మరో నిందితుడు గోవిందప్ప అరెస్టుకు రంగం సిద్ధమవుతోంది. వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడంతో అరెస్టు చేసేందుకు సిట్ గాలిస్తోంది.వాస్తవానికి కూటమి ప్రభుత్వం పక్కా ఆధారాలతో వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మద్యం కుంభకోణం జరిగినట్లు గుర్తించింది. కీలక నేత హస్తం ఉందని అనుమానిస్తోంది. పార్లమెంటులో టిడిపి పక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ అంశంపైనే మాట్లాడారు. అటు తరువాత కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కలిసి కీలక ఆధారాలు చూపించారు. అప్పటినుంచి మద్యం కుంభకోణం వేగవంతం అయ్యింది. సిట్ దూకుడుగా అడుగులు వేస్తోంది. అరెస్టులు సైతం కొనసాగాయి. ఇప్పుడు మనీ లాండరింగ్ కింద ఈడి ఎంటర్ కావడంతో.. కేసు మరింత బిగిసుకునే పరిస్థితి ఉంది.

## యాక్టివ్ పాలిటిక్స్ కు దూరమేనా...



**విజయవాడ, మే 9, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకోన్నారని తెలిసింది. ఇక దేశ రాజకీయాల వైపు చూస్తున్నారా? కేంద్ర మంత్రిగా వెళ్లాలనుకుంటున్నారా? అంటే జరుగుతున్న పరిణామాలు అదే చెబుతున్నాయి. రానున్న కాలంలో ఇక్కడ జనసేన, టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసినప్పటికీ తాను రాష్ట్ర రాజకీయాల నుంచి దూరంగా ఉండాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండే కంటే కేంద్రంలో మంత్రి పదవి తీసుకుని దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ ఇటు బీజేపీతో పాటు జనసేనను కూడా బలోపేతం చేయాలని ఆయన భావిస్తున్నారని అంటున్నారు. అందుకోసమే తన సోదరుడు నాగబాబును ఇక్కడి పార్టీని పర్యవేక్షించేందుకు ఎమ్మెల్సీ చేశారంటున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎన్నాళ్లున్నా ఇక ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. పార్టీ అభిమానులు, కాపు సామాజికవర్గం నుంచి తనను ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారు. కానీ అనుభవం ఉన్న చంద్రబాబు ఉన్నసమయంలో తాను ముఖ్యమంత్రి పదవి చేపట్టలేరు. అందుకే పవన్ కల్యాణ్ కూడా తరచూ మరో పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చెబుతున్నారంటున్నారు. చంద్రబాబు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తాను కేంద్ర మంత్రిగా వెళితే రాష్ట్రానికి కూడా కొంత ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు ఇక్కడ తన సోదరుడు నాగబాబును మంత్రిని చేస్తే ఆయన పార్టీతో పాటు కూటమి నేతలకు దగ్గరగా ఉండే అవకాశముంటుందని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి అంటే ఆరోవేలుగా అందరూ అభివర్ణిస్తారు.మంత్రికి మించి ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేకించి ఎటువంటి అధికారాలుండవు. అదే కేంద్ర మంత్రి అయితే ముఖ్యమంత్రి తో సమానమైన హోదా ఉంటుంది. దీంతో పాటు ప్రొటోకాల్ కూడా ఉంటుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, తనను అభిమానించడం వల్లనే కొంత ప్రాధాన్యత ఇస్తున్నా ఈ పదవి అంటేనే పవన్ కల్యాణ్ కు మొహం మొత్తిందని అంటున్నారు. ఎన్నాళ్లు చేసినా ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది తప్ప ఎదుగుదల ఉండదని, అదే మోదీ కేబినెట్ లోకి వెళితే కొంత ఇమేజ్ కూడా పెరుగుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని సమాచారం. అయితే ఇప్పటికిప్పుడు కాకపోయినా వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు కు పోటీ చేయాలన్న ఆలోచన చేస్తున్నారని అంటున్నారు.మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందన్న నమ్మకమే ఈ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అందుకే పవన్ కల్యాణ్ బీజేపీ లైన్ లోకి వెళ్లారంటున్నారు. సనాతన ధర్మం అంటూ ఆయన నినాదాన్నిచేయడం కూడా ఇందులో భాగమేనని చెబుతున్నారు. మరొకవైపు నరేంద్ర మోదీ కూడా తనంటే మంచి అభిప్రాయం ఉంది. మోదీ గుడ్ లుక్స్ లో ఉన్నారు. ఈ సమయంలో మోదీ కేబినెట్ లో మంత్రిగా చేరితే కొంత వెసులుబాటు దొరుకుతుందని, రాష్ట్ర రాజకీయాలకు అవసరమైతే తర్వాత రావచ్చన్న యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది.

## జనాలకు దూరంగా మంత్రులు

**నెల్లూరు, మే 9, పెన్ పవర్:** కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే యాక్టివ్ గా ఉంటే సరిపోదు. మంత్రివర్గంలోని అందరు సభ్యులు సమిష్టిగా అడుగులు వేస్తేనే కూటమి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో గట్టెక్కుతుంది. వన్ మ్యాన్ షో ఇప్పుడు పనికి రాదు. గత ప్రభుత్వంలో జరిగిన లోటు పాట్లు ఈ ప్రభుత్వంలో కంటిన్యూ అవుతున్నాయి. చంద్రబాబు నాయుడు ఏ జిల్లాకు వెళ్లినా అక్కడ పార్టీ నేతలు, కార్యకర్తలతో మాత్రం ఖచ్చితంగా సమావేశమవుతున్నారు. కానీ మంత్రులకు మాత్రం తీరిక లేదు. రిబ్బన్ కట్ చేసి జిల్లాల నుంచి వెనుదిరిగి వస్తున్నారు. దీంతో చంద్రబాబు మంత్రుల విషయంలో గత కొన్ని నెలలు చేస్తున్న హెచ్చరికలు కూడా పనిచేయడం లేదన్నది తెలుగుదేశం పార్టీ లో వినిపిస్తున్న టాక్.అనేక జిల్లాల్లో టీడీపీ నేతల మధ్య వైరం తారా స్థాయికి చేరుకుంది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఎమ్మెల్యేలు కూడా ముఖ్యనేతలను, కార్యకర్తలను కలుపుకుని వెళ్లడం లేదు. ఇసుక, మద్యం వంటి వ్యాపారాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఉండి పార్టీ నేతలను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై పార్టీ కేంద్ర నాయకత్వానికి అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. అనేక చోట్ల గ్రూపులుగా విడిపోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలు కూడా వేర్వేరుగా జరుపుకుంటున్నారు. ఈ విషయం మంత్రుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రులు కానీ, ఆ జిల్లాకు చెందిన మంత్రులు కానీ తమకెందుకు వచ్చిందన్న ధోరణిలో ఉన్నారుమరొకవైపు కూటమి నేతల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక జిల్లాల్లో విడివిడిగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎవరి జెండా వారిదే. ఎవరి అజెండా వారిదే. ఈ విషయంలోనూ మంత్రులు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు పార్టీ అధినేతగా చిన్న చిన్న విషయాలను సర్దు చాటు చేసే సమయం ఉండదు. వాటిని మంత్రులు దగ్గరుండి సమయం వెచ్చించి కూర్చుని మనసు పెట్టి పని చేస్తే చాలా వరకూ విభేదాలు సమసిపోతాయి. చిన్న చిన్న సమస్యలే అయినా వాటిని పరిష్కరించే వారు లేక మరింత తీవ్రమై గ్యాప్ పెరిగి పార్టీకి నష్టం చేకూర్చే విధంగా తయారవుతున్నాయి. ఈ ప్రభావం వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ఉండే అవకాశముంది.మంత్రులకు ఫ్రీ హ్యాండ్ లేదా? అంటే దానికి పార్టీ నాయకత్వం నుంచి ఒకటే సమాధానం వస్తుంది. అసలు సమస్యపై దృష్టి పెడితే కదా? అది తీవ్రమైనదా? లేదా చిన్న సమస్య అని తెలిసేది అని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అసలు ప్రయత్నించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని అంటున్నారు. గతంలోనూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గాలలో పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలే మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ కొంప ముంచాయి. ఇప్పుడు అదే పరిస్థితి టీడీపీలోనూ ఉంది. అందుకే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు ఈ విషయంలో మంత్రులకు క్లాస్ పీకారని చెబుతున్నారు. ఏదైనా పెద్ద సమస్య ఉంటే తన వద్దకు తేవాలని, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని చెబుతున్నా మంత్రులు చెవికి ఎక్కించుకోవడం లేదు.

## సీనియర్లు రాజకీయ సన్యాసం

**విశాఖపట్టణం, మే 9 పెన్ పవర్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని వచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు.ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరి జిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలో తప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.

# మీ టికెట్ డబ్బులు మీకు ఇచ్చేస్తాం: ఐపీఎల్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, పాక్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరు దేశాలు పరస్పరం మిస్సైల్, డ్రోన్ దాడులు చేసుకుంటున్నాయి. దీంతో భారత్, పాక్ మధ్య అనధికారికంగా యుద్ధం మొదలైనట్లేనని సంకేతాలు వెలువడుతున్నాయి. భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల ప్రభావం ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్‌పైన కూడా పడింది. ఇరు దేశాల మధ్య భీకర దాడులు జరుగుతోన్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఐపీఎల్?ను వారం రోజుల పాటు వాయిదా వేసింది బీసీసీఐ. ఆటగాళ్ల భద్రత, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు శుక్రవారం (మే 9) బీసీసీఐ స్పష్టం చేసింది. ఐపీఎల్ వాయిదా పడటంతో ముందే టికెట్లు బుక్ చేసుకున్న అభిమానులకు ఆయా ఫ్రాంచైజ్‌లు టికెట్ డబ్బులు రిఫండ్ చేస్తున్నాయి. ఐపీఎల్ షెడ్యూల్ ప్రకారం.. 2025, మే 10న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్ కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. కానీ బీసీసీఐ ఐపీఎల్‌ను నిరవధిక వాయిదా వేయడంతో ఈ మ్యాచ్ రద్దైంది. దీంతో ఇప్పటికే ఈ మ్యాచ్ టికెట్లు బుక్ చేసుకున్న వారిలో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ మేనేజ్మెంట్ కీలక ప్రకటన చేసింది. ఎస్ఆర్‌హెచ్, కేకేఆర్ మ్యాచ్‌కు ఇప్పటి వరకు టికెట్లు బుక్ చేసుకున్న వారికి త్వరలోనే రిఫండ్ చెల్లిస్తామని తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా హైదరాబాద్ టీమ్ యజమాన్యం శుక్రవారం (మే 9) ఒక పోస్ట్ పెట్టింది. "ఉప్పల్ స్టేడియంలో మే 10న జరగనున్న KKR , SRH మ్యాచ్?కి సంబంధించి టికెట్లు బుక్ చేసుకున్న వారికి త్వరలోనే రిఫండ్ వస్తుంది" అని పోస్టులో పేర్కొన్నారు. ఆస్ట్రేలియన్ ప్లేయర్ పాట్ కమ్మిన్స్ నేతృత్వంలో బరిలోకి దిగిన %వా=న% ఈ సీజన్?లో ఇప్పటికే ప్లేఆఫ్ పోటీ నుంచి నిష్క్రమించింది. 11 మ్యాచులు ఆడిన హైదరాబాద్ కేవలం మూడింట్లోనే విజయం సాధించి.. ఏడు గేముల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా నిలిచిపోయింది. గత సీజన్లో అద్భుతంగా ఆడి రన్నరప్ గా నిలిచిన హైదరాబాద్ పై ఈ సారి సీజన్ ప్రారంభానికి ముందు భారీ అంచనాలున్నాయి. అంచనాలకు తగ్గట్లుగానే సీజన్ తొలి మ్యాచులోనే హైదరాబాద్ ఐపీఎల్ హిస్టరీలో రెండో హ్యాయెస్ట్ స్కోర్ సాధించి దుమ్మురేపింది. కానీ ఆ తర్వాత నుంచి హైదరాబాద్ పతనం ప్రారంభమైంది. వరుసగా ఐదు మ్యాచుల్లో ఓటమి పాలై.. చెత్త ప్రదర్శన చేసింది.

# దేశం కంటే క్రికెట్ గొప్పది కాదు : వారం రోజులు ఐపీఎల్ వాయిదా అంటున్న బీసీసీఐ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా–పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులలో క్రికెట్ ఫ్యాన్స్ ను ఉర్రూతలూగిస్తూ వస్తున్న ఐపీఎల్ నిర్వహణపై సందిగ్ధత నెలకొంది. ఐపీఎల్ రద్దు అవుతందని, లేదా నిరవధిక వాయిదా ఉంటుందనే ఊహాగానాల నడుమ మ్యాచ్ ల నిర్వహణపై బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. అసలు ఈ ఐపీఎల్ సీజన్ కంటిన్యూ అవుతుందా లేక పూర్తిగా రద్దవుతుందా అనే విషయంపై క్లారిటీ ఇచ్చింది బీసీసీఐ. నిరవధిక వాయిదా అంటూ వస్తున్న వార్తలపై క్లారిటీ ఇచ్చింది BCCI. ఇప్పటికిప్పుడు ఒకే ఒక్క వారం రోజులు మాత్రం మ్యాచులు నిలిపివేస్తున్నామని.. వారం రోజుల తర్వాత అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. దేశం కంటే.. మన దేశ సైనికుల కంటే క్రికెట్ గొప్పది కాదంటూ కూడా స్పష్టం చేసింది బీసీసీఐ. గురువారం (మే 8) అర్ధంతరంగా ధర్మశాలలో పంజాబ్ – ఢిల్లీ మ్యాచ్ ను వాయిదా చేసిన బీసీసీఐ చర్చోపచర్చల తర్వాత ఐపీఎల్ పై శుక్రవారం (మే 9) క్లారిటీ ఇచ్చింది. IPL 2025 ను వారం రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఇవాళ (శుక్రవారం మే 9) జరగాల్సిన లక్నో – బెంగళూరు మ్యాచ్ వాయిదా పడింది. "టాటా ఐపీఎల్ 2025 షెడ్యూల్ ను వారం రోజుల పాటువాయిదా వేస్తున్నట్లు బీసీసీఐ నిర్ణయం తీసుకుంది" అని సెక్రెటరీ దేవజిత్ సైకియా ప్రకటించారు. తదుపరి షెడ్యూల్ ను ఇండియా–పాక్ మధ్య ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఉద్రిక్తతలు తగ్గటం లేదా దీనిపై పూర్తి క్లారిటీ వచ్చిన తర్వాత షెడ్యూల్ ప్రకటిస్తామని చెప్పారు.

ప్రస్తుత పరిస్థితుల్లో క్రికెట్ కంటే దేశమే ముఖ్యమని, ప్రభుత్వానికి, సైనికులకు సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ లో ప్రాణాలకు తెగించి పోరాడిన సైనికుల పక్షాన బీసీసీ నిలుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. క్రికెట్ దేశ ప్రజల ప్యాషన్ అయినప్పటికీ.. దేశ భద్రత, ప్రయోజనాలతో పోల్చినప్పుడు దేశమే ముఖ్యమని పేర్కొన్నారు.

బీసీసీఐ నిర్ణయాన్ని అర్థం చేసుకుని సహకరిస్తున్న బ్రాడ్ కాస్టర్ జియో స్టార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా టైటిల్ స్పాన్సర్ టాటాతో పాటు అసోసియేట్ స్పాన్సర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగిపోయిన ఐపీఎల్ హిస్టరీ ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ పాకిస్తాన్ యుద్ధ వాతావరణంతో ఐపీఎల్ 18 మిగతా సెషన్ ను వాయిదా వేస్తున్నట్లు బీసీసీ కీలక ప్రకటన చేసింది. ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకుని మిగతా మ్యాచ్ లన్నింటిని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మే 8న ధర్మశాలలో పంజాబ్ ఢిల్లీ మ్యాచ్ అర్థాంతరంగా రద్దు చేసిన బీసీసీఐ మే 9న అత్యవసరంగా సమావేశమై తదుపరి ఐపీఎల్ మ్యాచ్ లన్నింటిని రద్దు చేస్తున్నట్లు తెలిపింది.

**ఇంకా ఆడాల్సిన మ్యాచ్ లు**

మార్చి 22న ప్రారంభమైన ఐపీఎల్ మే 25న ముగియాల్సి ఉంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజులపాటు జరగాల్సి ఉంది. మే 20న క్వాలిఫయర్ 1 (హైదరాబాద్ లో), మే 21న ఎలిమినేటర్ (హైదరాబాద్ లో )మే 23న క్వాలిఫయర్ 2 ( కోల్‌కతాలో) మే 25న ఫైనల్ ( కోల్‌కతాలో) జరగాల్సి ఉంది. అయితే భారత్ పాక్ ఉద్రిక్తత పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు అంటే మే 8(పంజాబ్ ఢిల్లీ మ్యాచ్ )తో కలిపి 58 ఐపీఎల్ మ్యాచ్ లు జరిగాయి. మిగతా 16 మ్యాచ్ లు ఎపుడు ఎక్కడ నిర్వహిస్తారనేదానిపై బీసీసీఐ త్వరలోనే స్పష్టత ఇవ్వనుంది.

**టాప్ లో గుజరాత్**

ఐపీఎల్ 18 సీజన్ లో మొత్తం 10 జట్లు పోటీ పడగా ఇప్పటి వరకు ఆడిన మ్యాచ్ లలో గుజరాత్ టైటాన్స్ జట్టు టేబుల్ లో 16 పాయింట్లతో (0.793)రన్ రేట్ తో టాప్ ప్లేస్ లో ఉంది. తర్వాత స్థానాల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 16 పాయింట్లతో రన్ రేట్ (0.482) కారణంగా రెండో ప్లేస్ లోఉంది. తర్వాత మూడో స్థానంలలో 15 పాయింట్లతో పంజాబ్, 14 పాయింట్లతో ముంబై నాల్గో స్థానంలో ఉన్నాయి.

**నాలుగు జట్లు ఎలిమినేట్**

13 పాయింట్లతో ఐదో స్థానంలో ఢిల్లీ, 11 పాయింట్లతో కోల్ కతా ఆరోస్థానం, 10 పాయింట్లతో లక్నో ఏడో స్థానంలో ఉన్నాయి. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు టోర్నమెంట్ ఎలిమినేట్ అయ్యాయి.

టాప్ స్కోరర్ గా సూర్య కుమార్ యాదవ్

ఐపీఎల్ 18 సెషన్ లో 12 ఇన్నింగ్స్ లు ఆడిన ముంబై బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ 510 రన్స్ తో టోర్నమెంట్ టాపర్ గా ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్ 509, శుభ్ మన్ గిల్ 508, ఆర్సీబీ నుంచి విరాట్ కోహ్లీ 505, గుజరాత్ బ్యాట్స్ మెన్ బట్లర్ 500 పరుగులతో ఉన్నారు.

**20 వికెట్లు తీసిన ప్రసిద్ధ కృష్ణ**

గుజరాత్ బౌలర్ ప్రసిద్ధ కృష్ణ 11 ఇన్నింగ్సుల్లో 20 వికెట్లు తీసి మొదటి స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత చెన్నై బౌలర్ నూర్ అహ్మద్ 12 ఇన్సింగ్సులు ఆడి 20 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇక ఆర్సీబీ నుంచి హజిల్ వుడ్, ముంబై నుంచి ట్రెంట్ బౌల్ట్ చెరో 18 వికెట్లతో మూడు, నాలుగు స్థానంలో ఉన్నారు.

**అభి షేక్**

అత్యధిక వ్యక్తిగత స్కోర్ : అభిషేక్ వర్మ 144 పరుగులు (సన్ రైజర్స్)

అత్యధిక సిక్సులు: నికోలస్ పూరన్ 34 (లక్నో)

అత్యధిక స్కోర్ జట్టు: 286 ( సన్ రైజర్స్)

# నటిగా ఫెయిలతే త్రిష సైకాలజిస్ట్!

అందాల త్రిష సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వరసగా సీనియర్ హీరోలతో ఛాన్సులందుకుంటూ బిజీగా ఉంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తైన సినిమాలు కొన్ని అయితే కమిట్ అయిన చిత్రాలు మరికొన్ని. ఇవన్నీ సక్సెస్ అయితే త్రిష కెరీర్ కి ఇంకొన్నాళ్లు తిరుంగుడదు. వయసుతో సంబంధం లేకుండా కొత్త అవకాశాలు అందుకోల్గుతుంది. నటిగా ఇప్పటికే చాలా సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో సుదీర్ఘ అనుభవం సంపాదించింది. త్రిషకు తీరని డ్రీమ్ రోల్స్ ఏవైనా ఉన్నాయా? అంటే ప్రిన్సెస్ తరహా పాత్రలు ఒక్కటే మిగిలి ఉన్నాయి. అలాగే లేడీ ఓరియేంటెడ్ నాయికగానూ ప్రూవ్ చేసుకోలేకపోయింది మినహా దాదాపు అన్ని రకాల పాత్రలు పోషించింది. ఇదంతా ఒకే ఒకవేళ త్రిష నటి అవ్వక పోయి ఉంటే? ఇంకే రంగంలో ఉండేది? అన్న ప్రశ్న ఆమె ముందుకెళ్లింది. దీనికి అమ్మడు ఏమని బధులిచ్చిందో తెలుసా? మంచి సైకాలజిస్ట్ ను అయ్యేదాన్ని అని తెలిపింది. నటనకంటే ముందే సైకాలజిస్ట్ అవ్వాలనుకుందిట. ఆ రకమైన చదువులు పూర్తి చేసిందిట. అదే సమ యంలో అందాల పోటీల్లో కూడా పాల్గొనడంతో అక్కడ సక్సెస్ అవ్వడంతో యాడ్స్ లో నటించే ఛాన్సులు రావడం... అదే సమయంలో సినిమాకి అవకాశం రావడంతో జీవితం కొత్త టర్నింగ్ తీసుకుందని తెలిపింది. త్రిష %-%నీ మనసు నాకు తెలుసు%-% అనే తెలుగు చిత్రంతోనే ఇక్కడ కెరీర్ ప్రారంభించింది. అటుపై %-%వర్షం%-, -%నువ్వొస్తానంటే నేనొద్దంటానా%-, -%అతడు%-, -%పౌర్ణమి%-, -%స్టాలిన్%-% లాంటి వరుస విజయవంతమైన చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. రెండు దశాబ్ధాలకు పైగా తెలుగులో కెరీర్ కొనసాగించింది. ఇప్పటికీ నవతరం భామల నుంచి పోటీని ఎదుర్కుంటూ సినిమాలు చేస్తుంది.









On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com